వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 26, మార్చి 2025 | 16 పేజీలు

## పలుగుపార పట్టిన జిల్లా కలెక్టర్



16లో.. ఉపాధి హామీ పనులు పరిశీలించిన కలెక్టర్

2 లో..




# డొంక తిరుగుడు సమాధానాలొద్దు...

ఆర్గనైజర్ల అక్రమాలపై రైతు కమిషన్ సీరియస్.

ఆర్గనైజర్ల పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలి.

జిల్లా వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యపు సమాధానాల పై ఆగ్రహం.

తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ చైర్మన్ కోదండరెడ్డి.

25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించాలని కమిషన్ ను కోరిన రైతు సంఘాలు...

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :** గడచిన నెల రోజులుగా వాజేడు,వెంకటాపురం మండలాలు కేంద్రాలుగా విదేశీ బహుళ జాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి ఆర్థికంగా నష్టపోయి, పంట పండలేదన్న నిస్పృహలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ చైర్మన్ కోదండ రెడ్డి కీలక సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్.అన్వేష్ రెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి,గంగాధర్,నరసింహ రెడ్డి, వెంకన్న యాదవ్ లతో కలసి ఆదివాసి గిరిజన వ్యవసాయ క్షేత్రాలలో మొక్కజొన్న విత్తన పంట వైఫల్యము, నష్టాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.



# నేలరాలిన తరాలపెల్లి తార..

తల్లడిల్లిన గ్రామం..

30 సంవత్సరాల విప్లవ ప్రయాణం..

పోరుబాటలోనే అశ్రులు ..

వరుస ఎన్ కౌంటర్‌లతో ఉమ్మడి వరంగల్ జిల్లా అలెర్ట్..



2లో..

హన్మకొండ బ్యూరో, మార్చి 25. (ప్రభాత వార్త): ఛత్తీస్ ఘడ్ దండాకారణ్యం లో పోలీస్, మావోయిస్టు ల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అంకేశ్వరకు సారయ్య (58) చనిపోయినట్టు సమాచారం.అతని మరణ వార్త విన్న తరాలపెల్లి గ్రామం తల్లడిల్లి పోయింది. తరాల పెల్లి తార నెల రాలిన తీరు తలచుకొని శోక సంద్రంలో ఉన్నారు. ఛత్తీస్ ఘడ్ దండాకారణ్యం లో పోలీస్ లతో జరిగిన ఎదురు కాల్పుల్లో అమరుడైన సరయ్యను తలచుకొని గ్రామం తల్లడిల్లి పోయింది.30 సంవత్సర సుదీర్ఘ విప్లవ ప్రయాణం ,పోరుబాటలో అసులు బాసారు.వరుస ఎన్ కౌంటర్ లతో ఉమ్మడి వరంగల్ జిల్లా మావోయిస్టు ల కుటుంబాలు ఉలిక్కిపడి బయ పడుతున్నారు.

# పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ..

# ఇద్దరు మహిళలు దుర్మరణం..





2లో..

టేకుమట్ల మార్చి 25 ప్రభాత వార్త: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (టి) శివార్లో అతివేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటనలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ (టి) గ్రామానికి చెందిన మోకిడి పూలమ్మ (45) మోకిడి సంధ్య(30) అనే మహిళలు వరి పొలంలో ..

# డొంక తిరుగుడు సమాధానాలొద్దు...

మొదటిపేజీ తరువాయి

### మనీల్యాండరింగ్ యాక్ట్ కింద వారిపై చర్యలు....

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ నేటి వరకు ఈ విషయంలో జరిగిన పురోగతిని వివరిస్తూ రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మొక్కజొన్న విత్తన పంట వైఫల్య సంఘటన దృష్టికి వచ్చిన వెంటనే క్షేత్రస్థాయిలో మొక్కజొన్న ఆకులు, కంకుల శాంపిల్స్ సేకరించి డిఎన్ఎ ఫింగర్ ప్రింట్ ల్యాబ్ హైదరాబాద్ కి పంపించడం జరిగిందన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారము మార్చి 12, 13వ తేదీలలో సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీకి సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వారి నివేదికను వ్యవసాయ శాఖ మంత్రికి సమర్పించినరాన్నారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు దిలీప్ కుమార్ అధ్యక్షతన క్షేత్రస్థాయిలో పర్యటించి మొక్కజొన్న ఉత్పాదకత ఎందుకు తగ్గిందనే కోణంలో విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి ఉన్నారని, అదేవిధంగా జిల్లా కలెక్టర్ సూచనలు ప్రకారము డిఏఓ, ఆర్డీవో లతో ఒక ప్రత్యేక కమిటీ వేసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం అయినదని, ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ విస్తీర్ణాధికారి ద్వారా మొక్కజొన్న విత్తన పంట క్షేత్రాలను సందర్శించి 959 మంది రైతులు 2168 ఎకరాల విస్తీర్ణంలో రైతులు నష్టపోయారని నివేదించి ఉన్నారు.

తదుపరి రైతు ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు ఆర్గనైజర్ లతో ఆర్డీవో ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేసి కంపెనీ ప్రతినిధులు నష్టపరిహారం చెల్లించు విషయంలో ప్రాథమిక అంగీకారం దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని, నష్ట పరిహారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో విత్తన కంపెనీలు జమచేయుటకు తగిన ఆదేశాలు జారీచేయడం జరిగిందని, అదేవిధంగా ఆర్గరైజర్స్ రైతులకు అనధికారికంగా అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చిన విషయంలో మనీ ల్యాండరింగ్ యాక్ట్ కింద వారిపై చర్యలు ప్రతిపాదించడం అయినదని, రైతుల ఆరోగ్య విషయంలో డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో కమిటీ వేసి మొక్కజొన్న పంట వల్ల కలిగే ఆరోగ్య దృశ్యప్రభావాలను అంచనా వేసి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియజేసినారు.

### మన్యం అడ్డాగా జన్యు మార్పిడి పంటల ప్రయోగాలు చేస్తున్నారు...

### ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స. నరసింహమూర్తి

వాజేడు, వెంకటాపురం, తాడ్వాయి, కన్నాయి గూడెం, మంగపేట, చర్ల, పినపాక (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) ఏజెన్సీ మండలాల్లో అమాయక ఆదివాసి రైతులను టార్గెట్ చేసి బహుళ జాతి విత్తనోత్పత్తికంపెనీలు చేస్తున్న మోసాల కారణంగా ఆదివాసీ రైతులు అప్పుల పాలు అయి నష్టపోయి బలవన్మరణాలకు సిద్ధపడుతున్నారు. వెంకటాపురం మండలానికి చెందిన కచ్చులపు చందర్ రావు, లేకం మధు కృష్ణ ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎల్టీఆర్, పేసా చట్టాలకు విరుద్ధంగా, ప్రభుత్వం అనుమతులు లేకుండా, 1966 విత్తన చట్టాన్ని సైతం లెక్క చేయకుండా గత కొన్నేళ్లుగా విదేశీ బహుళ జాతి విత్తన ఉత్పత్తి కంపెనీలు అమాయక ఆదివాసీ రైతుల పైన ఒప్పంద వ్యవసాయం పేరుతో వారిని వంచనకు గురిచేసాయి. ఈ దేశ చట్టాలను ఉల్లంఘించి ప్రయోగశాల నుండి నేరుగా ఆదివాసీల భూముల్లో జన్యుమార్పిడి పంటలు ప్రయోగం చేస్తున్నారు. వీటి వలన ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికి, బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పర్యావరణానికి పెనుముప్పుగా మారుతున్న ఈ సాగుతో ప్రాణాలు కోల్పోతున్నారు. నరేందర్ మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు ఒప్పంద నల్ల చట్టాలను రద్దు చేసే అంత వరకు పోరాడి కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయ రంగాన్ని హస్తగతం చేసుకోకుండా కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయత్నం మీకు తెలియనిది కాదు. కార్పొరేట్ కంపెనీలు తమ ఇష్టానసారంగా జన్యుమార్పిడి పంటలు ప్రయోగం చేస్తున్నారు. మొక్కజొన్న పొట్టలు తిని మట్టి రామారావు బస్తరు జిల్లా శరమంగి గ్రామానికి చెందిన గిరిజనుడు పని కోసం తన బావ మిడెం భీమయ్య మొక్కజొన్న చేనులో మొక్కలు విరిసి పది కంకులు కాల్చుకొని తిని రెండో రోజు ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ మరణించారు. ఒళ్లు నొప్పులు, వాపులు, దురదలు వచ్చి రైతులు, కూలీలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటన్నిటి పైన రైతులు నలభై రోజుల నుండి ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారు. విచారణ పేరుతో కొంత కాలయాపన జరగడం తో రైతులు మనో ధైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దయచేసి విచారణను వేగవంతం చేయాలని, బాధితులకు సత్వర న్యాయం చేయాలని దోషులను శిక్షి ంచాలని కోరుతూ ఉన్నాము. అలాగే చనిపోయిన రైతులకు ఒక్కొక్కరికి ఇరవై ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా వచ్చే విధంగా ఈ మొక్క జొన్న సాగు చేసి, అందులో పని చేసి వాటిని తిని గత ఏడాదిగా పక్షవాతం భారిన పడి లేవలేని స్థితిలో ఉన్న కచ్చులపు గౌరయ్య, నాగుల సమ్మయ్య మరియు కచ్చు లపు రాజమ్మ లను ఆర్థికంగా ఆదుకోవాలని వ్యవసాయ కమిషన్ చైర్మన్ ని కోరుతున్నాం.

### ఆర్గనైజర్ల అక్రమాలపై రైతు కమిషన్ సీరియస్.

రైతు ప్రతినిధులు మాట్లాడుతూ... మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో విదేశీ బహుళ జాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులోకి దింపి, రైతులను అధిక వడ్డీలతో ఆర్గనైజర్లు అప్పులపాలు చేసిన విషయం తెలిపారు. పంట సాగుచేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారము చెల్లించాలని, అధిక వడ్డీ రుణాలను నిరోధించాలని రైతులను ఆర్గనైజర్స్ ఏవిధమైన ఇబ్బంది చేయకుండా చర్యలు తీసుకోవాలని. ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొర్స. నరసింహమూర్తి రైతు కమిషన్ ను కోరారు.

ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ అధికారులకు పలు స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరిష్కార సూచనలు చేసినారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులు అధర్య పడవద్దని రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చినారు.





# పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ.. ఇద్దరు మహిళలు దుర్మరణం..

మొదటిపేజీ తరువాయి

కల్తులు చేరుతున్న క్రమంలో చిట్యాల నుంచి టేకుమట్ల వైపు పత్తి గింజల లోడుతో వస్తున్న లారీ టీఎస్ 05 యు బి 7 999 అనే నెంబర్ గల లారీ అతివేగంగా వస్తు పొలంలో పనిచేస్తున్న కూలీల పైకి దూసుకెళ్లిందని, పత్తి బస్తాల లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి పొలంలో పడటంతో పొలంలో పనిచేస్తున్న మహిళలపై పత్తి బస్తాలు పడడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కాగా ఇద్దరు మహిళలు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో రామకృష్ణాపూర్( టి ) గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి

### శాంతి భద్రతల సమస్యల మీద సమన్వయం

### నిబంధన విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు

### ప్రతి అంశంలో కార్యచరణతో ముందుకెళ్లాలి

### జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

క్రైమ్ ఖమ్మం మార్చి 25 ప్రభాతవార్త

ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు, మంగళవారం జిల్లా పోలీస్ కమిషనర్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశంలో మాట్లాడారు, శాంతి భద్రతలు తలెత్తకుండా సమన్వయం చేసుకోవాలని సూచించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధన విరుద్ధంగా వ్యవహరించి అక్రమ రమాణువులు పూర్తిగా కట్టడి చేయాలని కోరారు, పోలీస్ స్టేషన్ వారిగా నమోదైన గ్రేవ్ నాన్న గ్రేవ్ ఫోక్ షో కేసుల్లో చేసిన దర్యాప్తు వివరాల పురోగతిని వివరించారు పెండింగ్ కేసుల దర్యాప్తు విచారణ స్థితిగతులు వాటి ఉపయోగాలు సత్వర పరిష్కారం సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు, ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో భాగంగా నిర్వహించే రోడ్డు విస్తరణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలన్నారు, బెట్టింగ్ లోన్ యాప్ కార్యకర్తలు పై పూర్తిగా సమాచారం వస్తే వెంటనే దాడులు చేయాలని కోరారు, సమాజంలో నేరం చేసిన వారు ఎవరైనా శిక్షల నుండి తప్పించుకోలేరు అనే భావన నేరస్తుల్లో కలిగించాలని వివరించారు, కీలకమైన కేసుల్లో కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖల వరకు ప్రత్యక్షంలో కార్యచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు, ఈ సమావేశాలలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఏ నరేష్ కుమార్ శిక్షణ ఐపిఎస్ అధికారి రిత్విక్ సాయి ఏసీపి లు రమణమూర్తి తిరుపతిరెడ్డి రెహమాన్ రఘు వెంకటేశ్ సామరాజు రవి సర్వర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి ఆధ్వర్యంలో కోటి , గోటి తలంబ్రాల శోభయాత్ర

ఖమ్మం కల్చరల్ మార్చి 25 ప్రభాతవార్త:

ఖమ్మం కమాన్ బజార్ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ఇందిరా నగర్ పర్ణశాల వరకు శ్రీ రామనామ జపనామంతో ఆ భద్రాద్రి రామయ్య అనుగ్రహంతో తయారు చేసిన కోటి తలంబ్రాల శోభయాత్ర ను శ్రీ లక్షి ్మ బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వడ్డే లక్షి ్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా కోలాటాలు , దండ్య , భజన బృందాల తో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరాస్వామి , ఖమ్మం , మహబూబాద్ ఇన్స్పెక్టర్ రెంటల సమత , ఈఓ శ్రీకాంత్ , వెంకటేశ్వర స్వామి ఆలయం ఈఓ వేణుగోపాలచర్యులు , ఆలయ సిబ్బంది , పలుదేవలయ ఈఓ లు మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు , వేములపల్లి సీతారాంబాబు , పోలాస్ శ్రీనివాస్ , చోడవరపు కిషోర్ , చోడవరపు పుండరీ , వేల్పుల సుధాకర్ , వీరవెల్లి రాజేష్ , అరవపల్లి విద్యాసాగర్ , నాళ్ళ బాలు , బోయినపల్లి చంద్రశేఖర్ , కందుల శ్రీ కృష్ణ , గర్నృతి దీపక్ , సాయి బజన మండలి గన్నవరపు నాగేశ్వవు లు పాల్గొని ప్రారంభించరు . ఈ కార్యక్రమంలో పలు భక్త బృందాల నుండి సుమారుగా 2000 వేల మంది భక్తులు పాల్గొన్నారు . సీతా రాములు , లక్షణ , హనుమంత్ వేష ధారణ భక్తులను ప్రత్యేకంగా ఆకర్షింప చేశాయి . గత నాలుగు సంవ్సరాలుగా శ్రీ లక్షి ్మ బాలాజీ సేవ సమితి ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాలు ఖమ్మం లో శోభయాత్ర పూర్తి చేసుకుని భద్రాచలం వెళ్లి ఆలయ అధికారులు , అర్చకుల సమక్షం లో తలంబ్రాలు అందచేయటం జరుగుతున్నదని అదేవిధంగా ఈ సంవ్సరం 2 కింటలు పైన ఇవ్వటం జరుగుతుందని శ్రీ లక్షి ్మ బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వడ్డే లక్షి ్మ అన్నారు . ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు వి పూర్ణచంద్రచేశర్ , యం వెంకటరమణ , వి వెంకటేశ్వర్లు , రేవతి , ఎన్ నాగమణి , శ్రావణి , ఉమ , టోటల్ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నేలరాలిన తరాలపెల్లి తార..

ఇటీవల ఏటూరు నాగారం కు చెందిన దామోదర్ ఎన్ కౌంటర్ లో చనిపోయినట్లు పోలీస్ లు ప్రకటిస్తే మావోయిస్ట్ లు దానిని ఖండించారు. లేఖ కూడా విడుదల చేశారు. ఇప్పుడు హన్మకొండ జిల్లా మడికొండ మండలం తరాలపెల్లి గ్రామం మావోయిస్టు సారయ్య మృతి చెందినట్లు సమాచారం. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగిన కాల్పుల్లో మంగళ వారం ఉదయం అంకనపెల్లి సారయ్య (58 ) తండ్రి వెంకటయ్య హన్మకొండ జిల్లా మడికొండ మండలం తరలపెల్లి గ్రామం . 30 సంవత్సరాల క్రితం దళం లో చేరాడు. ప్రస్తుతం ప్రస్తుతం నార్త్ తెలంగాణ సెంట్రల్ జోనల్ బాధ్యతలు నిర్వహింస్తున్నారు. ఇతనిపై 25 లక్షల రివార్డ్ ఉంది. పాండరు ఆథర్ ( 27) బో డు గా గ్రామం. భైరంగ్ ఘడ్ మండలం. బీజాపూర్ జిల్లా. ఇతని వద్ద 12 బోర్ గన్ ఉంది. 2 లక్షల రివార్డ్ ఉంది. మన్ను బార్ సా (31) బో డు గా గ్రామం. భైరంగ్ ఘడ్ మండలం. బీజాపూర్ జిల్లా. ఇతని వద్ద 303 గన్ ఉంది. 2 లక్షల రివార్డ్ ఉంది. ప్రస్తుతం సారయ్య తల్లి దండ్రులు చనిపోయినట్టు సమాచారం. దళం లో చేరే ముందు సరయ్యకు ఒక తమ్ముడు ఉన్నాడు. అతనికి బార్య పిల్లలు ఉన్నారని తెలిసింది.

### అంతిమ యాత్ర ఎప్పుడో ,ఎక్కడో..?

అంకేశ్వరకు సారయ్య అంత్య క్రియలు ఎక్కడో అని గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఎప్పుడూ అని సారయ్య మృత దేహం కోసం వేచి ఉన్నారు.









# కేయూ అభివృద్ధికి సహకరించాలి

**-పార్ట్ టైం నోటిఫికేషన్ రిక్రూట్మెంట్ కోసం వెంటనే అనుమతి ఇవ్వాలి**

**- కేయూ విద్యార్థిసంఘాలు.. డాక్టరేట్ అసోసియేషన్**



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 25 (ప్రభాతవార్త) : కాకతీయ యూనివర్సిటీలోని గ్రంథాలయ ఆవరణలో విద్యార్థి సంఘాలు, కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ డాక్టర్ వడ్డేపల్లి మధు, భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు పాలమాకుల కొమురయ్య, మద్దిరాల మోహన్ రెడ్డి, మహమ్మద్ పాషా మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల నుండి కాకతీయ యూనివర్సిటీలో పార్ట్ టైం నోటిఫికేషన్ లేదు, దీనివల్ల కాకతీయ యూనివర్సిటీకి ఎన్నో ఆశయాలతోటి లక్ష్యాలు తోటి అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నిరాశ ఎదురవుతుంది, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో యూనివర్సిటీ అధికారులు విఫలమైందన్నారు, విద్యార్థుల నుండి డిపార్ట్మెంటల్ ఫీజు మెస్ ఫీజు హాస్టల్ ఫీజు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు కానీ వారికి నాణ్యమైనటువంటి విద్యను అందించడం లేదు, విద్యార్థులు రోడ్లమీదికి వచ్చి పాఠాలు బోధించాలని గొడవ చేస్తున్నారు, ఒకప్పుడు కాకతీయ యూనివర్సిటీలో 400 మంది ప్రొఫెసర్ ఉండేవారు, కానీ ఇప్పుడు 72 మంది మాత్రమే ఉన్నారు, చాలామంది ప్రొఫెసర్స్ రిటైర్ అయ్యారు, మిగతా ప్రొఫెసర్ నామినేటెడ్ పదవుల వలన వారికి పాఠాలు బోధించడానికి సమయం ఉండడం లేదు, కావున విద్యార్థుల భవిష్యత్తును కాకతీయ యూనివర్సిటీని అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పార్ట్ టైం రిక్రూట్మెంట్ చేసుకోవడానికి, వెంటనే పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ గౌరవ ఉపకులపతి ప్రతాపరెడ్డి గారు కూడా నిత్యం నిర్లక్ష్యం వహిస్తూ, గడిచిన ఆరు నెలల నుండి చేసిన అభివృద్ధి కూడా ఏమీలేదు. ఇదే నిర్లక్ష్యం వహిస్తే యూనివర్సిటీ అభివృద్ధిలో మరో పదేళ్ల వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. దీనిపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేరాజేందర్ రెడ్డి గారు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు గారు, స్థానిక మంత్రివర్యులు కొండా సురేఖ గారు, ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు, గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి పార్ట్ నోటిఫికేషన్ రిక్రూమెంట్ చేసుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాకతీయ యూనివర్సిటీలోని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనేక రాస్తారోకోలు, ధర్నాలు, టెంటు వేసి ఉద్యమాలు చేస్తామని, కాకతీయ యూనివర్సిటీ పరిపాలనను స్తంభింప చేస్తామని, పార్ట్ టైం నోటిఫికేషన్ గురించి మరో ఉద్యమాన్ని ప్రారంభిస్తామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోభారతీయ రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఆరూరి రంజిత్, డాక్టర్ వంగ మల్లేష్ గౌడ్, డాక్టర్ ఉర్సు రాజేందర్, అనిల్, సునీల్, సురేష్, రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# యూజీసీ నిబంధనలు విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తాయి




ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 25 (ప్రభాతవార్త) : కాకతీయ యూనివర్సిటీలోని గణిత శాస్త్ర విభాగం సెమినార్ హాల్లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ 52వ మహాసభ మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు సాయికిరణ్ ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించిన అనంతరం సభ ప్రారంభించారు. సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ హాజరై మాట్లాడుతూ యుజిసి తీసుకు వచ్చినటువంటి నూతన నిబంధనలు స్వయం ప్రతిపత్తి గల ప్రభుత్వ విశ్వవిద్యాలయాలపై నియంత్రణ దాడిగా అభివర్ణించారు అదేవిధంగా ఈ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలన్నీ కూడా కేంద్ర గుప్పిట్లోకి పోయే ప్రమాదం ఉందని, ఇది రాజ్యాంగ ఫెడరల్ వ్యవస్థకు ముప్పుగా మారుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకోవచ్చు ప్రాథమిక స్థాయి విద్య నుండి ఉన్నత స్థాయి విద్య వరకు విద్యా వ్యవస్థను పూర్తిగా కాషాయీకరణకు కార్పోటీకరణకు గురిచేస్తూ దేశంలో అత్యధిక భాగం మంది ప్రజలకు విద్యను ఉండకుండా చేస్తుందని ఆరోపించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా 9మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చెన్నూరి కార్యదర్శిగా బిరెడ్డి జస్వంత్ ఉపాధ్యక్షులుగా ఎం.పరిమళ, సహాయ కార్యదర్శులుగా పురుషోత్తం, సాయికిరణ్, ఇప్ప మల్లేష్, కమిటీ సభ్యులుగా అజయ్ సియాన్, ప్రశాంత్, యోగి, సందీప్, రాజ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. యూనివర్సిటీలో చేరిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని అలాగే యూనివర్సిటీ విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనాన్ని మెరుగైన విద్యను అందించాలని, యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేయికోట్లు కేటాయించాలని, విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ అందరిని కూడా పర్మినెంట్ చేయాలని ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే విధంగా కార్యాచరణ తీర్మానాలను మహాసభ ఆమోదించిందిఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గద్దం కృష్ణయ్య, ప్రొఫెసర్ అంజన్ రావు మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బొట్ల చక్రపాణి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు ఈశ్వర్, ఇస్మాయిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ట్స్ కళాశాల అధ్యాపకునికి సంస్కృతరత్న పురస్కారం!



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 25 (ప్రభాతవార్త) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సంస్కృత విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న వేదాంతం హరికుమార్‌కు విజయవాడలోని విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి రత్న ఉగాది పురస్కారం 2025 పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు మంగళవారం ప్రిన్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హరికుమార్‌ను ప్రిన్సిపల్ జ్యోతితో పాటు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు సాహిత్య కళారంగాలలో మంచి ప్రావీణ్యత కలవారు ఉన్నారన్నారు. నిరంతరం పరిశోధనపై దృష్టి కేంద్రీకరించాలని, పని చేసుకుంటూ పోతే ఇటువంటి పురస్కారాలు సాధించవచ్చు అన్నారు. డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పాలకుర్తి, మార్చి 25 (ప్రభాతవార్త) : పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందారు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బెల్లంకొండ సోమయ్య(48) వృత్తి రీత్యా గీత కార్మికుడు. ఉదయం పని ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చాడు. కాళ్లు చేతులు శుభ్రం చేసుకునే క్రమంలో ట్యాంకు వద్దకు వెళ్ళగా మోటారు పని చేయడం లేదని గ్రహించి మరమ్మత్తు చేద్దామని ప్రయత్నించగ కరెంట్ షాక్‌కు గురై అపస్మారక స్థితికి వెళ్ళాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం సోమయ్యను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే చనిపోయాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉద్యమకారులు హామీలను వెంటనే అమలు చేయాలి

చెన్నారావుపేట, మార్చి 25, (ప్రభాతవార్త) చెన్నారావుపేట మండల కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఉద్యమాలలో కష్ట నష్టాలకు ఓర్చి ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు టిఆర్ఎస్ కమిటీని ఏర్పాటు చేయడంలో భాగంగా ఉద్యమకారులు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మూడు రమేష్‌నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జార్ఖండ్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారులకు నెలకు 25వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఎన్నికల్లో గెలువడానికి ఎన్నికల్లో గెలవడానికి ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రాజేందర్, విజేందర్, సుమన్‌రాథక్షడ్, రమేష్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి అంగడి వేలం.. రూ.52.93లక్షలు..!



రఘునాథపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త) : రఘునాథపల్లి మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే అంగడి కొరకు మంగళవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప ఆధ్వర్యంలో బహిరంగ అంగడి వేలం నిర్వహించగా వేలం పాటలో 20 మంది పాల్గొనగా, నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి చెందిన దూదిమెట్ల వెంకటేశ్వర్లు 52లక్షల,93వేలకు అంగడి వేలాన్ని దక్కించుకున్నారు. గత సంవత్సరం నిర్వహించిన బహిరంగ అంగడి వేలాన్ని నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లికి చెందిన తెలుసూరి నరసింహ 21లక్ష,14 వేల రూపాయలకు అంగడి వేలాన్ని దక్కించుకోని 8 నెలల పాటు అయన అంగడిని కొనసాగించడం జరిగింది. కొత్తగా అంగడి వేలాన్ని దక్కించుకున్న దూదిమెట్ల వెంకటేశ్వర్లు ఏప్రిల్ 1వ తేది 2025 నుండి మొదలై, 2026 మార్చి 31వరకు అంగడిని కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో రఘునాథ పల్లి గ్రామ ప్రత్యేక అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, మండల పంచాయ తీ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, పంచాయతీ సిబ్బంది అజ్మత్, రవి పాల్గొన్నారు.

## యూత్ పార్లమెంటు పోటీలలో విద్యార్థులకు బహుమతులు!

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 25 (ప్రభాతవార్త) : కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇటీవల విశ్వవిద్యాలయం క్యాంపస్ లో నిర్వహించిన జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు రెండవ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ చందులాల్ డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.




## 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు మంజూరు

### మండల వ్యవసాయ అధికారి శ్రీజ

*మల్హార్ రావు, మార్చి 25, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్) లో భాగంగా మండల మహిళా రైతులకు 202425 వ్యవసాయ సంవత్సరానికి గాను 50 శాతం రాయితీపై 14 పనిముట్లు మంజూరు కావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి శ్రీజ తెలిపారు. ఇందులో భాగంగా రోటవేటర్స్ 2,కల్టివేటర్/ కేజీ వీల్స్/డిస్క్ హారో 2, బ్యాటరీ స్ప్రేయర్స్ 5 ,పవర్ ఆపరేటర్స్ స్ప్రేయర్స్ 4 ,బ్రష్ కట్టర్ 1 మొదలగు పనిముట్లు మంజూరు కావడం జరిగిందని ఇట్టి పనిముట్ల కోసం భూమి కలిగిన మహిళా రైతులు అప్లికేషన్ చేసుకోగలరని తెలిపారు. మహిళా రైతులు అప్లికేషన్ తో పాటుగా ఆధార్ కార్డు,పట్టా పాస్ బుక్ జిరాక్స్, ట్రాక్టర్ కి సంబంధించిన వస్తువు కొనుగోలుకుట్రాక్టర్ ఆర్సి (లిది),డీటెయిల్స్, పాస్ ఫోటో మొదలగు పత్రాలను మండల వ్యవసాయ కార్యాలయం కొయ్యూరులో అందజేయవలసిందిగా ఆమె కోరారు.

## మహిళా సాధికారత పై అవగాహన సదస్సు

*మల్హార్ రావు, మార్చి 25, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మల్లారం అంగన్వాడి సెంటర్లో బాలల హక్కుల పై, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఐసిడిఎస్, మహిళా సాధికారత కేంద్రం ,సఖి కేంద్రం, వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పథకాలు సుకన్య సమృద్ధి యోజన , బేటి బచావో బేటి పడావో, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్, బాల్యవివాహాల నిర్మూలన వంటి పలు చట్టాలను వివరిస్తూ, మహిళలు సాధికారతను సాధించుటకు సంపూర్ణంగా అవగాహనను కల్పించారు. ఈ సందర్భంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా ,చిన్నపిల్లల సమస్యల పరిష్కారం కోసం 1098, వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం 14567, మహిళా సమస్యల పరిష్కారం కోసం 181 టోల్ ఫ్రీ నెంబర్లకు, సైబర్ క్రైమ్ సమస్యలు వస్తే 1930 ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి , మహిళా సాధికారత ఇన్చార్జి మిషన్ కోఆర్డినేటర్ అనూష, జెండర్ స్పెషలిస్ట్ మమత, సఖి సరిత,అంగన్వాడి టీచర్స్ , కిశోర బాలికలు మరియు గర్భిణీలు, బాలింతలు, టీచర్స్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

*చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త*

రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని మైనార్టీ సంఘం మజీద్ మహ్మదీయ కమిటీ అధ్యక్షుడు ఎండి. అయ్యూం తెలిపారు. మంగళవారం పాతముగ్ధంపురం మజీద్లో తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ అంజద్ పాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రార్థనలు నిర్వహించి అనంతరం విందు ఆరగించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రషీద్, మాజీ జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, అన్వర్, బషీర్, వలీ, కరీం, యాకుబ్, ఇమామ్, మహ్మద్పాషా,

## నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్

*మలహార్ రావు, మార్చి 25, ప్రభాతవార్త*



ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కాటారం పరిధిలో నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా డైరెక్టర్ అఫ్ ఎన్ఫోర్స్మెంట్ కమలసన్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ అఫ్ వరంగల్ అంజన్ రావు, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ భూపాలపల్లి వి శ్రీనివాస్ వారి ఆదేశాల మేరకు మలహార్ రావు మండలంలోని అడ్వాలపల్లి, దుబ్బపేట, గాదాంపల్లి గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించి 2 కేసులు నమోదు చేసి, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి 12 లీటర్ల నాటు సారాయి మరియు 40 కేజీల చక్కరను స్వాధీనం చేసుకుని 600 లీటర్ల చక్కర పానకంను ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి నాటు సారాయి అనర్థాలపై అవగాహనా కలిగించి, వాటిని తయారు చేసినా, కలిగి వున్నా, రవాణా చేసిన, అమ్మిన చట్టం ప్రకారం కఠిన చర్యలు వుంటాయని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ రాంచందర్, కానిస్టేబుల్ వెంకట రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కన్నీళ్లు

### కోరిక మేరకు క్రికెట్ కిట్ అందజేత

### అన్నగా అండగా ఉంటానని భరోసా

*మహాదేవపూర్ (పలిమెల), మార్చి 25, ప్రభాతవార్త*



సార్ నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా.. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" క్యాన్సర్ తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి. వింటే మనసున్న ప్రతీ మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏకంగా కన్నీళ్లు పెట్టుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్ తో బాధపడుతూ... హైదరాబాద్ లోని స్పర్శ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. నేనున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న మంత్రి శ్రీధర్ బాబు.. అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంత అన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి శ్రీధర్ బాబు ధైర్యం చెప్పారు.

## సింహాచలంలోదొంతి అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలు

*నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త*



సింహాచలం శ్రీవరాహలక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మార్కెట్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మిదేవరా బోనాలు

*మహాముత్తారం, మార్చి 25, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామములో ఆదివాసీ నాయకపోడ్ కులస్థుల ఆరాధ్య దేవత అయిన లక్ష్మి దేవి బోనాలను ఘనంగా నిర్వహులు నిర్వహించారు. నాయకపోడ్ కులస్థులు ఇంటింటికి బోనాలతో లక్ష్మిదేవరా గుడి వద్దకు వచ్చి బోనాలను నెత్తిన పెట్టుకొని తిరుగుతూ అంగరంగ వైభావంగా పూజలు చేసి లక్ష్మి దేవర,పోతారాజు, గురుపోతు శివాసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. తండోపా తండాలుగా ప్రజలు తరలివచ్చి లక్ష్మి దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, టెంకాయలు, కానుకలు సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. అందరు బాగుండాలని, పంటలు పండాలని తల్లిని వేడుకున్నట్లు ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ పూజారి భీముని అశోక్, కులపెద్దలు ఇనుముల సమ్మయ్య, మాజీ సర్పంచ్ బైరి కొమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సువర్ణ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

*ఖానాపురం, మార్చి 25, ప్రభాతవార్త*



ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సాంబశివరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను, పిసిపిఎన్డి టి స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా అందించే సేవల గురించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మంను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలను అందించాలని సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాంబశివరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి అరుణ్కుమార్, మాత శిశు సంరక్షణ అధికారిని డా.అర్చన, డిప్యూటి డెమో అనిల్కుమార్, నాగరాజు, పల్లె డా.కల్పన, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రాజయ్య, నర్సింగ్ ఆఫీసర్ చిన్ని హెల్త్ సూపర్వైజర్ దామోదర్రెడ్డి, దేవిక, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, ల్యాబ్ టెక్నిషియన్ వేణుగోపాల్, ఎన్సీడీ స్టాఫ్ నర్సు సబిత, వైద్య సిబ్బంది, భాస్కర్, రాంప్రసాద్రెడ్డి, విజయ, సుజాత, వినోద, మేరి, రమ్య, భాగ్గవి, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

*నెక్కొండ, మార్చి 25, ప్రభాతవార్త*

నెక్కొండ మండలం గుండ్రపల్లి వాస్తవ్యులు ధర్మరావుకి ముఖ్యమంత్రి సహాయం కింద 52000 రూపాయలు చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామరపు శిరీష, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సముద్రాల కనుకయ్య, గుండ్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్ల శివకుమార్, మహ్మద్ ఆఫ్జల్, మదర్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు.**

**దావత్ ఏ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే**

**హసన్ పర్తి, మార్చి 25, ప్రభాతవార్త.** మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మైనార్టీ ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపాడు. హసన్ పర్తి మండల ముస్లిం సోదరులకు ప్రగట్టుగుట్ట సమీపంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ మహమ్మద్ అజీజ్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో పాల్గొన్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షి ంచారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో



హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఫింగిలి వెంకట్రామి రెడ్డి, టిపిపిపి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మనీ శేకర్ రావు, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పినింటి అనిల్ రావు, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కార్పొరేటర్లు వరుణగంటి అరుణ కుమారి, జక్కుల రజిత కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి అరుణ రమేష్, నేదునూరి సునీల్, వీసం సురేందర్ రెడ్డి, వెంకటస్వామి, పెద్దమ్మ నరసింహా రాములు, కనపర్తి కిరణ్ తో పాటు జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, సయ్యద్ ఇంతియాజ్, హసన్ పర్తి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ ఖాన్, సయ్యద్ జలీల్, మొహమ్మద్ అఫ్జల్, సయ్యద్ సలీం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలపై లాఠీచార్జీ నిరసిస్తూ ర్యాలీ రాస్తారోకో

**ఆశా లకు 18 వేల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**




**మార్చ్ 25, ప్రభాతవార్త బాలసముద్రం :** ఆశాలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని మెడికల్ కమిషనరేట్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ప్రభుత్వం ఆశలపై లాఠీచార్జి చేసి అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ సెంటర్ వద్దకు వరకు ప్రదర్శన నిర్వహించి అరగంట పాటు రాస్తారోకో చేశారు. దీంతో ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్తంభించింది. ఆశాల ఐక్యత వర్ధిల్లాలి, ప్రభుత్వ నిర్బంధం ఆపాలి, అక్రమ కేసులు ఎత్తివేయాలి, సిఐటియు జిందాబాద్, ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాలపై లాఠీచార్జి నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. మహిళలపై మగ పోలీసుల చేత లాఠీచార్జి చేయడం బలవంతంగా ఆరెస్ట్ చేస్తూ మహిళలని కూడా చూడకుండా ఈడ్చి వ్యాన్లో ఎక్కించడంతో చాలామంది ఆశాలు సొమ్మసిల్లిపోయారని, ఈ విధంగా మహిళలపై దాడులు సరైనవి కావు అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకే 18000 ఆశాలు డిమాండ్ చేస్తున్నారని ఇచ్చిన హామీని అమలు చేయడానికి ముఖ్యమంత్రి 15 నెలలు గడుస్తున్న ఎందుకు అమలు చేయడం లేదని ఆయన డిమాండ్ చేశారు. డ్యూటీలో మరణిస్తే ఆశలకు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ఆశలను మూడవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూని యన్ సిఐటియు నాయకులు సిహెచ్ రాజేశ్వరి, ఈ. శోభ, లీల, గొర్రె పుతిలి, రమ, భాగ్య, సంపూర్ణ, స్వప్న, ఏం. కవిత, తార లతోపాటు ఆశాలు పాల్గొన్నారు.

## వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు కాలేజీల పై చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి**

**మార్చి 25, ప్రభాత వార్త బాలసముద్రం :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వరంగల్ గ్రేటర్ నగరంలో వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు.మంగళవారం హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రతి విద్యార్థికి మానసిక ప్రశాంతత అవ సరమని డాక్టర్లు చెబుతున్న అవేమీ పట్టించుకోకుండా ప్రైవేటు జూనియర్ కాలేజీలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేయడం కోసం కోచింగ్ ల పేరుతో క్లాసులు నిర్వహించి విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ప్రైవేటు కాలేజీలకు ర్యాంకులే కావాలి తప్ప విద్యార్థుల ఆరోగ్య అవసరం లేదని, కోచింగ్ ల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తుంటే జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ప్రకటించిన బోర్డు ప్రైవేటుగా కోచింగ్ నిర్వహిస్తున్న కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఇంటర్



ప్రథమ సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు సెకండ్ ఇయర్ క్లాసులు నిర్వహిస్తున్నారని, ముందస్తుగా క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కట్టాలని వేధిస్తున్నారని, ఇంటర్ బోర్డు షెడ్యూలు ప్రకటించక ముందే అడ్మిషన్లు నిర్వహిస్తూ, ముందస్తు క్లాసులు, కోచింగ్ నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజి లపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేపడతామని డివైఎఫ్ఐ కార్యదర్శి తిరుపతి హెచ్చరించారు. ఈ సమా వేశంలో డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి డి. సాంబమూర్తి, హనుమ కొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, నాయకులు మంద సుచందర్, ఓ,చిరంజీవి, యువన్, కర్ణాకర్, అనిల్,రాజు,శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలు సంతోషకరం.

**శాయంపేట, మార్చి 25, (ప్రభాతవార్త)** మండలంలోని పత్తిపాక గ్రామంలో గల విజ్ఞాన భారతి జై హనుమాన్ గ్రామైఖ్య సంఘాలలోని 43 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.7 లక్షల 96 వేల 400 వందల వడ్డె లేని రుణాలు రావడం సంతోషకరంగా ఉందని ఆ సంఘాల సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం పత్తిపాక గ్రామంలో గ్రామక్య సంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా సిసి గుర్రం విజయ్ కుమార్ హాజరై వడ్డీ లేని రుణాల జాబితాను చదివి వినిపించారు. ఈ సందర్భంగా తమకు అత్యధికంగా వడ్డీ లేని రుణాలు వేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏలు కవిత, సృజన, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.






## పేకాట రాయుళ్లు అరెస్ట్.

*శాయంపేట , మార్చి 25, (ప్రభాతవార్త)*



పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. శాయంపేట మండలం మైలారం గ్రామంలో సోమవారం పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా చల్ల అమరేందర్ రెడ్డి ఇంటి ముందు కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయగా అదే గ్రామానికి చెందిన చల్లా అమరేందర్ రెడ్డి, నర్ర కుమారస్వామి,కన్నా చానిక్య, జుపాక మహేందర్, దుదిపాల రామురెడ్డి, జక్కుల కృష్ణమూర్తి పట్టుకొని వారి వద్ద నుండి రూ. 17,520,(6 )సెల్ ఫోన్ ,పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ దాడుల్లో ఎస్సై జె.పరమేశ్వర్ తోపాటు ఏఎస్ఐ ఎం. కుమారస్వామి, డి.శ్రీనివాస్, ఎండి.ఖలీల్,వి. శివ శంకర్ వెంకట ప్రసాద్.కె.రాజులు ఉన్నారు.

## హెల్మెట్ లేకుండా బైక్‌లు నడపడం నేరం: ఎస్సై చందర్

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: ఎస్సై రాజు**

**వర్ధన్నపేట, మార్చి 25, ప్రభాత వార్త:** వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం పోలీసులు పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్సై చందర్ మాట్లాడుతూ.. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్సై రాజు మాట్లాడుతూ.. ఓవర్ లోడుతో లారీలు వెళ్లడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు హైవేపై ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్.

**ఎస్సై జక్కుల పరమేష్.**

*శాయంపేట, మార్చి 25, (ప్రభాతవార్త)*



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్టు ఎస్సై జక్కుల పరమేష్ వెల్లడించారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా శాయంపేట నుండి మందారిపేట వైపు ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్ తనిఖీ చేయగా ఇసుకకు సంబంధించిన ప్రభుత్వ అనుమతి పత్రాలు లేనందున టీఎస్ 25 బి 1539 ట్రాక్టర్ను , రేగొండ మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఇచ్చంతల సునీల్ ట్రాక్టర్ డ్రైవర్ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి ట్రాక్టర్ను సీజ్ చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు.ఈ కేసులో శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ తోపాటు ఏఎస్ఐ ఎం. కుమారస్వామి, హెచ్ సి కె.రవీందర్ , పోలీస్ సిబ్బంది ఆర్.సతీష్ లు ఉన్నారు

# ప్రజావాణిలో న్యాయం చేయాలని కలెక్టర్ ఎదుట ఓ దళితుడి ఆవేదన

**పేరుకే ప్రజావాణి మాత్రమేనని,**
**ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండటం లేదని,**
**అ అన్సహనం వ్యక్త పరిచిన భూమి కోల్పోయిన బాధితుడు.**

**ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :** ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామానికి చెందిన కవ్వంపెల్లి స్వప్న, వైఫ్ ఆఫ్ అనిల్ కుమార్ లకు అత్తగారు బండారుపల్లి గ్రామానికి చెందిన మాసపాక బిక్షపతి కూతురికి పసుపు కుంకుమల కింద, 348 సర్వే నంబర్ గల భూమిలో ఎకరం 10 గుంటలలో గిఫ్ట్ కింద 26 గుంటలు ఇవ్వనైనది. ఇట్టి భూమిలో గత ప్రభుత్వం ఐటీడీఏ, జి సిసి పెట్రోల్ బంకునకు తీసుకొనగా, అట్టి భూమి గురించి రెండు, మూడు సంవత్సరాల నుండి ప్రజావాణిలో మొర పెట్టుకున్నప్పటికీ గత కలెక్టర్ గారు ఫ్లాటు, ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ న్యాయం జరగట్లేదని, ఇట్టి విషయాన్ని స్థానిక మంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లగా, వీరికి న్యాయం చేయండి అని కలెక్టర్ గారికి రాసినప్పటికీ జాప్యం చేస్తున్నారని, ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ, అధికారులు వస్తున్నారు పోతున్నారు గానీ మాకు న్యాయం జరగట్లేదు అని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ భూ సమస్యల గురించి సమావేశం జరిగినప్పుడు కమిషన్ చైర్మన్ గారి ఎదుట విన్నవించుకోగా, వీరికి సత్వరమే న్యాయం



చేయాలని కలెక్టర్ గారికి ఆదేశాలు జారీ చేసినప్పటి కూడా న్యాయం జరగడం లేదని వాపోయారు. ఆ బంకు పక్కన ఖాళీ స్థలం మాకు ఇప్పించాలని వేడుకున్నప్పటికీ, ఆ స్థలం ఖాళీగా ఉండడంతో బొచ్చు సమ్మయ్య నర్సాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి గత ములుగు సబ్ రిజిస్టర్ తస్లీమా ఉన్నప్పుడు నకిలీ డాక్యుమెంలను సృష్టించుకుని ఆ డాక్యుమెంట్లో తేదీ తప్పు పడగా దీనిపై మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య బొచ్చు సమయ్యపై ములుగు ఆర్డిఒ, కలెక్టర్లకు ఫిర్యాదు చేయగా అతను రౌడీ షీటర్లను పెట్టిచ్చి మొగుళ్ళ భద్రయ్య పై దాడి చేయించగా, బొచ్చు సమ్మయ్య పై కేసు నమోదు అయి, జైలుకు పోయిన సందర్భాలు కూడా జరిగాయి. కావున భూ కబ్జాకు గురి చేస్తున్నా బొచ్చు సమ్మయ్య పై చట్టపరమైన చర్య తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఎదుట తెలియజేశాడు. సత్వరమే మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

# పాలంపేట కేన్ పరిరక్షణలోపట్టు వదలని విక్రమార్కుడు డా. సుతారి సతీష్

**17 ఏళ్ల అలుపెరగని పోరాటం**
**కేన్ మెన్ ఆఫ్ తెలంగాణ గా పేరు**
**కేన్ మేన్ ఆఫ్ ఇండియా లక్ష్మణ్ ప్రోత్సాహం**
**కేన్ పరిరక్షణ ధ్యేయమంటున్నా డా. సుతారి సతీష్**

**ములుగు, మార్చి 25 ప్రభాతవార్త ;** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన డాక్టర్. సుతారి సతీష్ పాలంపేట గ్రామ సమీపంలోని రామప్ప పరిసరాల్లో ఉన్న కేన్ మొక్కల పరిరక్షణకు 17 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులను అభ్యసించి వృక్షశాస్త్రంలో డాక్టరేట్ పొందిన డాక్టర్ సుతారి సతీష్ ములుగు ప్రాంతంలోని అటవీ సంపదను, అరుదైన వృక్షాలను కాపాడడం, జీవ వైవిధ్య పరిరక్షణకు కృషి చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాడు. పాలంపేట సమీపంలో సుమారు 51 ఎకరాలలో కేన్ తో పాటు వివిధ రకాల వృక్షాలు జంతువులు పక్షులు నివాసం ఉంటున్న ప్రాంతం ప్రస్తుతం కబ్జా కోరల్లో కొట్టుమిట్టాడుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా అటవీ భూమిని కబ్జాకోర్లు ఆక్రమించుకుంటూ వరి సాగు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో డాక్టర్ సుతారి సతీష్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి అందులో ఉన్న అరుదైన వృక్ష సంపద కేన్ మొక్కలను పరిరక్షించాలని లక్ష్యంతో ఆయన అటవీ ఉన్నతాధికారులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిరక్షణకు కృషి చేస్తున్నారు. ఒకప్పుడు 50 ఎకరాలలో విస్తరించి ఉన్న కేన్ అటవీ ప్రాంతం ప్రస్తుతం కేవలం 5 ఎకరాలకు పరిమితం కావడం అటవీ అధికారుల నిరక్ష్యాన్లికి అద్దం పడుతుంది. ఈ నేపథ్యంలో డాక్టర్ సుతారి సతీష్ ఈ భూములను పరిరసంచుకుంటూ అరుదైన వృక్ష జాలాన్ని కాపాడాలని ఉద్దేశంతో ప్రభుత్వానికి, అటవీ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతూ 2008 నుండి 2025 వరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నాడు.





కాకతీయ యూనివర్సిటీలో తెలంగాణ జిల్లాల అడవుల మీద రీసెర్చ్ చేసి 2013లో డాక్టర్ పొందాడు. ఇప్పటివరకు 50 వరకు పరిశోధనాత్మక వ్యాసాలు వివిధ జర్నల్స్ లో ప్రచురితం అయినాయి. ఇక అప్పటినుండి మరింత పట్టుదలతో ములుగు జిల్లా అటవీ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి వృక్ష సంపదను కాపాడడానికి ఎనలేని కృషి చేస్తున్నాడు. కేన్ వృక్ష సంపదను విద్యార్థులకు పరిచయం చేసేందుకుగాను తాను పనిచేస్తున్న వాగ్దేవి డిగ్రీ, ఇంటర్ కళాశాలల విద్యార్థులను పాలంపేట ప్రాంతానికి తీసుకువచ్చి కేను వృక్షజాతి తో పాటు జీవ వైవిధ్యానికి సంబంధించిన మొక్కలు పక్షులు, జంతువుల గురించి వారికి ప్రత్యక్ష అనుభవం కల్పిస్తున్నాడు. అలాగే తాడువాయి అడవుల్లో గత సంవత్సరం ఏర్పడ్డ టోర్నీడో కారణంగా వేలాది వృక్షాలు నేల వాలడం పై ప్రత్యేక పరిశోధన జరిపి ప్రభుత్వానికి నివేదించారు. అలాగే విద్యార్థి లోకాన్ని సైతం ఆ ప్రాంతానికి తీసుకెళ్లి వృక్షాలు పడిపోవడానికి మూల కారణాలను వారికి వివరించారు. రానున్న రోజుల్లో అడవులను కాపాడే బాధ్యత విద్యార్థులపై ఉందని ఆయన వారిని ప్రేరేపించారు. 17 ఏళ్లుగా వృక్ష సంపదను కాపాడేందుకు తన సొంత ఖర్చులతో విద్యార్థులను, సామాజిక కార్యకర్తలను తీసుకువస్తూ అడవుల పరిరక్షణకు పాటుపడుతుండడంతో డాక్టర్ సుతారి సతీష్ ను కేన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ గా పిలుస్తున్నారు. వాగ్దేవి డిగ్రీ, ఇంటర్ కళాశాలల లో అసోసియేట్ ప్రొఫెసర్ గా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ బోటనీకి వ్యవహరిస్తున్న సుతారి సతీష్ విద్యార్థులను ఎంతోమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ నవ భారతానికి బీజం వేస్తున్నాడు. 17 ఏళ్లుగా కేన్ ముక్కలతో పాటు అరుదైన వృక్షజాతి సంపదను కాపాడడంతో పాటు బయోడైవర్సిటీ పైన ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్న డాక్టర్ సితారి సతీష్ ఎంతోమందికి ఆదర్శప్రాయుడుగా నిలుస్తున్నాడు. కేన్ మొక్కలతో పాటు వృక్ష జాతులను కాపాడడంలో డాక్టర్ సుతారి సతీష్ చేస్తున్న పోరాట ఫలితం త్వరలో రావాలని పలువురు కోరుకుంటున్నారు. చిన్న వయసులోనే మోయని భారం నెత్తిన వేసుకొని భారతావనిలో పుట్టినందుకు తన విద్యుక్త ధర్మానికి కట్టుబడి ఉండడం, పట్ల పలువురు అభినందిస్తున్నారు. డాక్టర్ సుతారి సతీష్ కేన్ పరిరక్షణకు చేస్తున్న కృషిని పత్రికల ద్వారా గుర్తించిన ఇండియా డాక్టర్ ఏసీ లక్ష్మణ్ అతడిని ప్రోత్సహిస్తూ రూ.10 వేలు అందించేందుకు ముందుకు రాగా డాక్టర్ సతీష్ లక్ష్మణ్ సార్ తో మాట్లాడుతూ మీ ప్రోత్సాహం ఉంటే పోతుందని ఇలాంటి ఆర్థిక ప్రోత్సాహకాలు తనకు వద్దంటూ సున్నితంగా తిరస్కరించడం అతని ఔన్నత్యానికి అర్థం పడుతుంది.

# ములుగు వార్త



## మొక్కజొన్న విత్తన కంపెనీ దళారీలపై కేసులు నమోదు

**శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఏఎస్పీ ఏటూరునాగారం.**



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** విదేశీ బహుళ జాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతూ నష్టపోయిన రైతులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో అమాయకుల ఆర్థిక అవసరాలని ఆసరాగా చేసుకొని జరుగుతున్న ఈ దందాకు చెక్ పెట్టే దిశగా అధికార యంత్రాంగం ముందుకు కదులుతోంది. ఈ క్రమంలోనే వెంకటాపురం మండలం యోగితనగరం గ్రామానికి చెందిన పాయం రాంబాబు అనే రైతు హైటెక్ కంపెనీకి చెందిన దళారీ అయినా మన్యం సురేష్ అనే వ్యక్తి అధిక దిగుబడులు వస్తాయని నమ్మబలికి సదరు రైతుకు విత్తనాలు ఇవ్వగా అవి తీసుకొని తన యొక్క నాలుగు ఎకరాలలో విత్తనాలు తీసుకొని మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేయగా సుమారు 5 లక్షల రూపాయల పంట నష్టం జరిగింది అని పాయం రాంబాబు ఇచ్చిన దరఖాస్తు మేరకు వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.అదే విధంగా వాజేడు మండలం పూసూరు గ్రామానికి చెందిన జాడి రాంబాబు అని రైతు తన తొమ్మిది ఎకరాలలో బేయర్ కంపెనీకి చెందిన విత్తనాలను మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన చిలకమర్రి వేణు అనే వ్యక్తి అధిక దిగుబడులు వస్తాయని సదరు రైతును నమ్మించగా ఆ దళారీ వద్ద నుంచి తీసుకొని సాగు చేయగా సుమారు ఏడు లక్షల పంట నష్టం జరిగింది అని జాడి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాజేడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.పై రెండు కేసులపై అన్ని కోణాల్లో లోతుగా విచారణ జరిపి సదురు రైతులకు న్యాయం జరిగే విధంగా సంబంధిత దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శివం ఉపాధ్యాయ, ఐపీఎస్ ఏటూరునాగారం వారు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## పర్యావరణానికి ప్రాణం పోస్తున్న మాజీ ఎంపీపీ

**ఇంటి ఆవరణలో 100 రకాల మొక్కల పెంపకం**

**ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి శ్రీదేవి యాదవులు పర్యావరణానికి ప్రాణం పోస్తున్నారు. నేడు గ్లోబల్ వార్మింగ్ తో ప్రపంచం వంచిపోతున్న తరుణంలో తమ వంతుగా పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశంతో ఇంటి పెరట్లో ఐదు గుంటల స్థలంలో సుమారు 100 రకాల మొక్కలను పెంచుతున్నారు. ఇంటి ఆవరణలో సపోటా, దానిమ్మ, వాటర్ ఆపిల్, జామ, రామ ఫలం, లక్ష్మణ ఫలం, సీతాఫలం, అన్వఫలం, కొబ్బరి, జీడి, మామిడి, వెలక్కాయ, నిమ్మ, బత్తాయి, నిమ్మ, చింత, బొప్పాయి, అరటి, కొబ్బరి, ఉసిరి, బిర్యానీ ఆకు, మామిడి, రేగు, గంగ రేగు లతోపాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నారు. మాజీ ఎంపీపీ ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరు ఈ యొక్క పండ్ల తోటను చూసి ఆశ్చర్యం చెందుతున్నారు. దంపతులిద్దరూ నిత్యం ప్రతిరోజు చెట్లకు నీళ్లు పోస్తూ వాటిని సంరక్షిస్తున్నారు.



# ముదిరాజులను బిసిడి నుండి బీసీ ఏ లోకి మార్చాలి

**మత్స్యకారుల ఇన్సూరెన్స్ పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి**
**మెపా ములుగు జిల్లా అధ్యక్షులు రాజేందర్**

**ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :** ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం మన ముదిరాజులని విద్య లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో, వివిధ వృత్తుల్లో మరియు రాజకీయాల్లో కూడా ముందుకు వెళ్లే విధంగా భవిష్యత్ ప్రణాళిక రూపకల్పన చేస్తుంది...సంఖ్యా పరంగా ఎక్కువ జనాభా ఉన్న మనం,ఆర్థికంగా వెనుకబడటానికి గల కారణాలని, వాటి మూలల్ని వెతుకుతూ,ఏం చేస్తే మనం అన్ని రంగాల్లో ముందుకు పోతామో,వాటన్నిటినితో ఒక ఎజెండా తయారు చేసి, ఒక కమిటీ గా ఆ సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నాం.ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు తరువాత, ప్రత్యేక బడ్జెట్ తో అర్హులందరికీ న్యాయం జరిగేలాగ చూస్తూ,ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టో లో చేర్చిన అంశం మరియు ఎప్పటి నుండో పోరాటం చేస్తున్న బి సి డి నుండి బిసి ఏ కి ముదిరాజులని చేర్చడమా, లేక ప్రత్యేక రిజర్వేషన్ చెయ్యడం గురించి మెపా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తుంది.అది కాకుండా ఎప్పటి నుండో పెండింగ్ లో ఉన్న చేపల చెరువుల్లో ఆకస్మికంగా మరణించిన మత్స్యకారుల ఇన్సూరెన్స్ ల బకాయిలని విడుదల చెయ్యాలి అని, మరియు 60 ఏళ్ళు నిండిన ప్రతీ మత్స్య కారుడికి ప్రభుత్వ పెన్షన్ విధానం అమలు చెయ్యాలి.రాష్టం మొత్తం పెండింగ్ లో ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్స్ లని పూర్తి చెయ్యాలి.అదే విధంగా రాష్ట్ర స్థాయిలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలం లో ముదిరాజ్ భవన్ ని నిర్మించాలని మెపా రాష్ట్ర కమిటీ, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గారికి ఒక నివేదిక సమర్పించి,వినతి పత్రం ఇవ్వడం జరిగింది..తెలంగాణ రాష్ట్రం లో ఏ ముదిరాజ్ కి ఆపద వచ్చినా, ఏ విషయం లో నైనా, ఏదో ఒక రకంగా సహాయం చెయ్యడానికి మెపా నిస్వార్థంగా, నిష్కల్మషంగా, రాగద్వేషాలకి అతీతంగా,ఎప్పుడు ముందుగా నిలబడుతుంది. ముదిరాజులు అన్ని రంగాల్లో చైతన్యంగా, అభివృద్ధి పథం లో ముందుకు వెళ్లడమే మెప్ప ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.



# యువతలో నైపుణ్యాల వెలికితీసే వేదిక యువ ఉత్సవ్

...ములుగు జిల్లా గిరిజన గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్...ఠాగూర్ హర్ సింగ్.

ఏటూరునాగారం కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో ములుగు జిల్లా స్థాయి యువ ఉత్సవం..

ఎన్ వై కే డిప్యూటీ డైరెక్టర్.. చింతల అన్వేష్.





**ఏటూరునాగారం రూరల్,మార్చి 25, ప్రభాతవార్త :** విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ నిలిచిందని తెలంగాణ గిరిజన గురుకులాల ములుగు రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకార్యక్రమ నిర్వాహకులైన నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అనే అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.భారత ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో భాగంగా యువ ఉత్సవ్‌లో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపడుతున్న కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరం అని అన్నారు.యువ ఉత్సవ్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ములుగు రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయా నైపుణ్యాలను వెలికితీసే విధంగా నెహ్రూ యువకేంద్ర మై భారత్ యువ ఉత్సవ్ నిలిచిందని కొనియాడారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు. యువతీ యువకులు ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకోవాలని సూచించారు. యువత చదువుతో పాటుగా పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై సైతం దృష్టి పెట్టాలని కోరారు. విజేతలుగా నిలిచే విధంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. శ్రీనివాస్ రెడ్డి డిసిఓ మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. విజేతలకు సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఎఫ్పిఓ శ్రీధర్, సిడిపిఓ ప్రేమలత, కళాశాల ప్రిన్సిపల్ రేణుక, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ యూత్ క్లబ్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు

: పసర ఎస్ ఐ అచ్చు. కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** యువత బెట్టింగులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనిపసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ హెచ్చరించారు. ఎస్ ఐ ఆధ్వర్యంలో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై యాప్స్ ల ద్వారా ఎవరైనా బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని, మంగళవారం పాపయ్యపల్లె గ్రామం లో ప్రజలతో మాట్లాడి ఎస్ ఐ వారికి అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానంగా తమ పిల్లలు ఏమి చేస్తున్నారో విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అవసరాలకు మించి వారికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారుతుందని అన్నారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న, ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమాచారం అందించే వారికి పారితోషకం అందిస్తామని ఎస్సై ఏ. కమలాకర్ తెలిపారు

# పసరా నూతన కాకతీయ వాకర్స్ క్లబ్ ఏర్పాటు

కాకతీయ వాకర్స్ క్లబ్ అధ్యక్షులుగా దిడ్డి మోహన్ రావు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామంలో ఉదయం సాయంత్రం వాకింగ్ చేయు వారి నుండి నూతనంగా కాకతీయ వాకర్స్ క్లబ్ ఏర్పడింది.ఈ వాకర్స్ క్లబ్ లో సుమారు 50 మంది సభ్యులు దిడ్డి మోహన్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా సూడి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా డాక్టర్ కుమారస్వామి కోశాధికారిగా భూక్య బాబురావు,సభ్యులుగా 50 మంది ఉన్నారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ, కాకతీయ వాకర్స్ క్లబ్ సభ్యులు అందరూ ఏకగ్రీవ తీర్మానం చేసి ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఉదయం సాయంత్రం వ్యాయామం అవసరం దాని ప్రాముఖ్యత విషయమై వాకింగ్ యోగా జాగింగ్ ఇతరత్రా ఆరోగ్య సంబంధిత ప్రయోజనాలు తీసుకోవలసిన ఆహారం పాటించ వలసిన ఆరోగ్య నియమాలు మాట్లాడుకుని ఒక కమిటీని ఎన్నుకోవడం జరిగిందిని,ఈ కమిటీలో పాల్గొన్న సభ్యులందరూ ఆరోగ్య సంబంధిత మానవ సంబంధిత అవసరాలు నియమాలు ఆనందం ఆహ్లాదం ఉండే విధంగా ఉండాలని నూతనంగా ఎన్నికైన దిడ్డి మోహన్ రావు అన్నారు.

# అమ్మవార్ల దీవెనలు అందరికి ఉండాలి

విత్తనాభివృద్ధి సంస్థచైర్మెన్ సుంకేట అన్వేష్ రెడ్డి.

**తాడ్వాయి, ప్రభాతవార్త (మార్చి25)** అమ్మవార్ల దీవెనలు అందరికీ ఉండాలని వీత్తనభివృద్ధి సంస్థ చైర్మేన్ అన్వేష్ రెడ్డి అన్నారు. మండలంలోని మేడారాన్ని ఆయన మంగళవారం సందర్శించారు .మండల కాంగ్రేసు నాయకులు ఘనస్వాగతం పలికారు.డోలువాయిద్యాలతో అధికారులు, పూజారులు, స్వాగతంపలికారు. సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకున్నారు. పూజారులు దేవతల ప్రసాదాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అందరికి దేవతలు దీవెనలు అందించాలన్నారు. ప్రభుత్వానికి సల్లనిసూపు ప్రసాదించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లాకిసాన్ సెల్ అద్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, తాడ్వాయిమండల అద్యక్షులు బొల్లుదేవేందర్ ముదిరాజ్, మంగపేటమండల అద్యక్షులు మైల జయరాంరెడ్డి, గోవిందరావుపేట మండల అద్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సాహకారసంఘం చైర్మెన్ పులుసంపత్ గౌడ్, మహిళసంఘం జిల్లా అద్యక్షురాలు రేగకళ్యాణి, తాడ్వాయి మాజిసర్పంచు ఇర్పసునీల్ దొర, మాజి ఎంపిటీసి బత్తిని రాజుగౌడ్, జిల్లాసీనియర్ నాయకులు పీరీలవెంకన్న, భూషబోయినరవి పాకరాజేందర్, మేడారం యూత్ నాయకులు రానారమేష్, వావీలాల రాంబాబు, గజ్జల రాజశేఖర్ తదితరులుపాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# సిసి రోడ్ పనులను ప్రారంభించిన. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

*ఏటూరునాగారం రూరల్,మార్చి 25, ప్రభాతవార్త :*



పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి !! స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో, ఏటూరునాగారం మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా మంజూరైన మడుగూరి రంగయ్య ఇంటి నుండి చల్ల సమ్మయ్య కరకట్ట వరకు 10 లక్షల రూపాయలు మరియు డిగ్రీ కాలేజ్ ఇంటర్నల్ రోడ్ టూ ఐటిడిఏ క్వార్టర్స్ వరకు 10 లక్షల రూపాయలు గల రెండు రోడ్ల పనులను ప్రారంభించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, శివాలయం కమిటీ చైర్మన్ మాడుగురి ప్రసాద్, టౌన్ బీసీ సెల్ అధ్యక్షుడు వలస తిరుపతి, చెన్నెం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులను పరేషాన్ చేసిన విద్యుత్ బస్సు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



త్తెలంగాణ ప్రభుత్వం వైవిధ్యంగా విద్యుత్ తో నడిచే బస్సులను ప్రవేశపెట్టి కొంతకాలమే అయినా అవి అక్కడక్కడ ప్రయాణికులను పరేషాన్ చేసిన విద్యుత్ బస్సులతో నిరుత్సాహ పడుతున్న ప్రయాణికులు. గోవిందరావుపేట మండలంలో మంగళవారం నాడు సాయంత్రం సమయంలో హన్మకొండ నుండి మంగపేటకు వెళ్లాల్సిన వరంగల్ టు డిపో బస్సు పసరా గ్రామ సమీపానకు రాగానే విద్యుత్ అంతరాయంతో ముందుకు సాగలేక ప్రయాణికులను పరేషాన్ చేసింది. విద్యుత్ బస్సు మొరాయించి న సమయానికి సుమారు బస్సులో 35 మంది ప్రయాణికులు ఉండగా ఆ ప్రయాణికులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారై ఉండగా విద్యుత్ బస్సు మురాయించడంతో అయోగమ్య పరిస్థితిలో వేరే బస్సు కోసం ఎదురుచూస్తూ నానా తంటాలు పడినారు. విద్యుత్ బస్సులను దూర ప్రాంతాలకు ప్రయాణింప చేయడం విద్యుత్ బస్సులకు మహాలక్షి త్ర పథకం వర్తింపజేయడం వలన బస్సులు అధిక లోడు వలన దూర ప్రాంతాలకు వెళ్లలేక ప్రయాణికులను గమ్యానికి చేర్చలేక సమస్యలు తలెత్తుతున్నాయని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పసర లో చలివేంద్రం ప్రారంభం

## ప్రారంభించిన డిఆర్డిఓ ఏం సంపత్ రావు.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి అడిషనల్ కలెక్టర్, జెడ్పీ సి ఓ, డిఆర్డిఓ ఎం.సంపత్ రావు, మండల ఎంపీడీఓ జోహార్ రెడ్డి, ఆదేశాల మేరకు, మండల ఎంపీ ఓ శరత్ బాబు లో తో కలిసి పసర గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నూతనంగా చలివేంద్రం ని ప్రారంభించారని పంచాయతీ కార్యదర్శి సంగినేని శ్వేతతెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ, అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా, గ్రామ ప్రజల సౌకర్యార్థం ,ప్రయాణికుల కోసం, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో,గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**శాసన మండలి సభ్యులు బసవరాజు సారయ్య**

**జిల్లాలో రాష్ట్రస్థాయి మేళ ఏర్పాటు చేయడం అభినందనీయం**

**నకిలీ విత్తనాల నివారణకు మేళ ఎంతగానో దోహదపడుతుంది.**

**రైతులు సాటిగా మారటంలో ఎఫ్ఈఓల పాత్ర కీలకం: కలెక్టర్**

**రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగ రాఘవరెడ్డి.**



*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 25 ప్రభాతవార్త:* రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి సభ్యులు బసవరాజ్ సారయ్య సూచించారు. మంగళవారం వరంగల్ నగరంలోని రంగసాయిపేట జీఎం గార్డెన్లో నిర్వహించిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల రాష్ట్ర స్థాయి మేళాను రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మెన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి లతో కలిసి ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య ముఖ్యంగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు కొన సాగనున్న మేళా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని ఉద్ఘాటించారు. వివిధ జిల్లాలకు చెందిన రైతులు ఏర్పాటుచేసిన 50 వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ను పరిశీలించారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం కే దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో రైతులు, మహిళలు, కార్మికులకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నవని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా బ్యాంకు లింకేజీలు, రైతులు తక్కువ పెట్టుబడితో వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అధిక రాబడి పొందే విధంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఈ మేళా లో అందిస్తారని, దేశంలోని చిన్న సన్నకారు రైతుల భేరసారాల శక్తిని మార్కెట్ లింకేజీని పెంచి వారిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటుచేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి వివిధ వినూత్న వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఎఫ్ పి ఓల వృద్ధి, అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ పద్ధతులపై వివరిస్తారని తెలిపారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ల సహకారంతో రాష్ట్ర స్థాయి మేళా ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని, పండించిన పంటకు గిట్టుబాటు అందించే విధంగా వివిధ వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా రైతును బలోపేతం చేయడానికి గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని, నకిలీ విత్తనాల వల్ల మోసపోతున్నారని, ఇలా జరగకుండా రైతులను చైతన్యం చేయడానికి మేళా ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పది మంది తో సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల గ్రూపు లను ఏర్పాటు చేసి రైతులకు లాభం చేకూరే విధంగా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని, రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వివిధ పంటలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని రైతు లకు అందించాలని రాష్ట్రంలో దేశం లో ఆయిల్ పామ్ పంట సాగు తక్కువ విస్తీర్ణంలో సాగు అవుతుందని ఆయిల్ సాగును ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.375 కోట్లను కేటాయించిందని, ఈ పంట సాగు చేయడానికి నీటి వినియోగం ఎక్కువ అనే అపోహను రైతులు వీడనాడాలని అన్నారు. వరి పంటకు వాడే నీటిలో మూడవ వంతు నీటి ద్వారా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయవచ్చునని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులకు లాభసాటిగా మారడంలో ఎఫ్పీ ఓ ల పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సుమారు 40 ఉత్పత్తిదారుల సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్, అమ్మకం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. చిన్న మరియు సన్నకారు రైతులు వనరులను సమష్టిగా యాక్సెస్ చేసి వారి ఉత్పత్తుల ను, మార్కెట్ సంబంధాలను మెరుగుపరిచి ఆదాయం పెంచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. జిల్లా యంత్రాంగం రైతు ఉత్పత్తిదారుల సంఘా లకు అవసరమైన అనుమతులు, సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేసి, జిల్లాలో పెద్దఎత్తున రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఆర్థికాభివృద్ధికి చిన్న తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు ను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు అధిక లాభాలు వచ్చే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కృషి చేయాలన్నారు. దళారీ వ్యవస్థ ద్వారా రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎఫ్ పి ఓ వల్ల రైతులు సమష్టి బలం ఇన్పుట్స్ ఉత్పాదకములు పొందవచ్చని అన్నారు. సాంకేతిక శిక్షణ, రైతుల ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్, ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేయడానికి సహాయపడుతుందని తెలిపారు. రైతులు (ఎఫ్పిఓ) రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని అన్నారు. మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 40 ఎఫ్ పి ఓ లు పాల్గొని తమ ఉత్పత్తులను విక్రయిస్తూన్నారని. దాదాపుగా 1000 మంది రైతులు ఈ మేళాను సందర్శించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ఉత్పత్తి చేసిన గృహ, వంటగది అవసరాలు, ఆరోగ్యకర అల్పాహారాలు, అందం, ఆరోగ్య సంరక్షణ తదితర సహజ సిద్దమైన మేలైన ఉత్పత్తులను ఆసక్తి వున్న ప్రజలు కొనుగోలు చేయుటకు, రైతు యొక్క



ఉత్పాదకతను పెంచటానికి, ఉత్పత్తులకు మార్కెట్ అనుసంధానాల ద్వారా అధిక రాబడి మరియు ఆదాయమును పెంపొందించుటకు కొత్త నీశివీ లు ఏర్పడిన సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు నీశివీల నిర్వహణ, ఉత్పత్తి ప్రాసెసింగ్, విలువ, మార్కెట్ లింకేజీలు మరియు సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మొదలైన అంశాలలో మద్దతు అందిస్తామని అన్నారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన 50 వ్యవసాయ సంబంధిత పనిముట్లు, యంత్రాలు, ఉత్పత్తుల స్టాళ్లను అతిథులు సందర్శించి యంత్రాల పనితీరు, ఉపయోగాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ సి డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రామన్సింగ్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పి జె టి ఏ యు డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి అనురాధ డిఆర్డిఓ కౌసల్యాదేవి, రామ్ రెడ్డి, జిల్లా ఉద్యానవనాల ఆధికారి సంగీతలక్ష్మి, మార్కెటింగ్ అధికారి సురేఖ, స్థానిక కార్పొరేటర్ అరుణ విక్టర్, 33 జిల్లాల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

వేసవిలో త్రాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్రాగునీరు, సాగు నీరు, ఉపాది హామీ పథకం అమలు, ఎల్ ఆర్ ఎస్, ఇంటి పన్నులు వసూలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం.పీ.డి.ఓ లు, ఎంపీఓ లు, ఏ పీఓ లు, మిషన్ భగీరథ ఏ.ఈ లు, డి.ఈ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల లో అధికారులు క్షేత్ర స్థాయిలో పంచాయితీ సెక్రటరీల ద్వారా పరిశీలించి నివేదికలు తయారు చేసి అందించాలి, మండల స్థాయిలో అధికారులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్రాగు నీటి సమస్య లాపి నివేదికలు అందించాలని తెలిపారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాను అందించాలని ఎక్కడైనా త్రాగు నీటి సమస్య తలెత్తితే అధికారులు ముందుగానే ప్రజలకు తెలియజేయాలి అని గ్రామాలలో బోర్లు, చేతి పంపులు పని తీరును పరిశీలించాలని సమస్యలు ఉన్న చోట మరమ్మత్తులు చెయ్యినచాలను పేర్కొన్నారు. సాగు నీరు సమస్య తలెత్తకుండా చూడాలని క్షేత్ర స్థాయిలో పరిశీలించి కలువలు, చెరువులు నుండి సాగవుతున్న పంటలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎలాంటి సమస్య ఉన్నా పై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు సరైన పనిదినాలు కల్పించాలని కూలీలకు 5రోజులలో డబ్బు చెల్లించాలని ఉదయం సాయంత్రం పని దినాలు కల్పించాలని నిర్దేశిత టార్గెట్ ను సాధించాలని తెలిపారు. 31 మార్చి కల్ల అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మందికి పని కల్పించాలని తెలిపారు. ఎంపీడీవో లు పంచాయితీ సెక్రటరీ ల తో సమన్వయ పరుచుకుంటూ టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. సగ్రిగేశన్ షెడ్ లను ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ గురించి ప్రభుత్వం కొత్త జిఓ ఇవ్వడం జరిగింది మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ డబ్బు చెల్లించిన వారికి 25 శాతం మాఫీ ఉంటుందని ఎల్.ఆర్.ఎస్ చెల్లించిన వెంటనే అధికారులు వెరిఫికేషన్ కు వెళ్లాలని తెలిపారు. కాటారం మండలంలో అత్యధిక దరఖాస్తులు ఉన్నాయని వెంటనే వాటిని పరిశీలించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఇంటి పన్నులు వసూలు హేపట్టలని ఇప్పటి వరకు జిల్లాలో 91 శాతం ఇంటిపనులు వసూలు చేశారని మిగిలిన అన్ని ఈనెల 31 వటేది వరకు పూర్తి చేయాలనీ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ను త్వరిత గతిన చేపట్టాలని మంజూరైన ఇల్ల నిర్మాణం పనులు మొదలు పెట్టాలని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మంజూరైన ప్రతి ఇంటికి మార్కింగ్ చేయించాలని ఇంటి నిర్మాణం చేపట్టి పునాది నిర్మించగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడతాయని తర్వాత మిగిలిన పనులు చేపట్టాలని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని సాంకేతిక సమస్యలు పరిష్కలరినాచాల్ని ఆదేశించారు. ఏప్రిల్ 1వ తేది నుండి ప్రభుత్వం సన్న బియ్యం అందించబోతుందని నూతన రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులును క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులకు రేషన్ కార్డుల వెరిఫికేషన్ కోసం తయారు చేసిన ప్రత్యేక మొబైల్ యాప్ గురించి శిక్షణా ఇచ్చి యాప్ ద్వారా చేయాలని తెలుసుకున్నారు. గ్రామ సభ ప్రజా పాలన సభలలో వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, మిషన్ భగీరథ ఈ ఈ మణిక్యాల రావు, డిఆర్డిఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు, అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కోటలో మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన

### మెగా హార్వెస్టర్ డే వేడుకల్లో పాల్గొన్న అధికారులు

### రైతు అడ్వాంట సీడ్స్ తోనే అధిక దిగుబడి సాధ్యం

వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 25 ప్రభాతవార్త :



కిలా వరంగల్ మండలం తూర్పు కోట చెందిన మెడిశెట్టి రాజేష్ చేనులో మంగళవారం అడ్వాంట సీడ్స్ 765 వారు మొక్కజొన్న చేనులోమెగా హార్వెస్ట్ డే కార్యక్రమంలో భాగంగా క్షేత్ర స్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు రైతుల ముందు ఒక గుంటలో వచ్చే దిగుబడిని కంకులు పట్టించి ప్రత్యక్షంగా చూపించారు . ఈ హార్వెస్ట్ డే లో కంపెనీ ప్రతినిధులు ఒక ఎకరానికి 42.5 క్వింటాళ్ల దిగుబడిని చూపించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ఈ మొక్కజొన్న అధిక వర్షాలకు దెబ్బతినకుండా చేను ఎత్తు తక్కువ పెరిగి కిందపడకుండా ఉంటుందని తెలిపారు. గింజ నారంజ రంగులో వుంది కాబట్టి మార్కెట్ లో మిగతా రకాలతో పోల్చుకుంటే రేటు ఎక్కువ పడే అవకాశం గా ఉంటుందని పేర్కొన్నారు. బెండు సన్నంగా వుంది అని చేను మొత్తం కంకులు ఒకే తీరు వుందని, ఎకరానికి 42.5 క్వింటాల్ దిగుబడి రావడం సంతోషంగా వుందని రైతు హర్షం వ్యక్తం చేశారు. ..ఈ యసంగి,వర్షాకాలం అడ్వాంట 765 హైబ్రిడ్ మొక్కజొన్న రైతులు వేసుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు ఈ కార్యక్రమంలో అడ్వంట కంపెనీ , టీఎస్ఎం. ప్రవీణ్ గౌడ్ ఎండీవో చింతం వినయ్ మరియు 120 మంది పైగా రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని తహశీల్దార్ గిరిబాబు అన్నారు. మండల కేంద్రంలోని మసీదు లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ఇస్మాయిల్, కరీము, అఖిల్, షకీల్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం

నర్మెట, మార్చి 25 ప్రభాతవార్త :

వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఓవర్ లోడ్ రిలీఫ్ కోసం నర్మెట మండలకేంద్రంలో రెండు అదనపు 63కెవి డిటిఆర్ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు డి ఈ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం నర్మెట మండలకేంద్రం లో సిబ్బందితో కలిసి ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఈ ఎం.అనిల్ కుమార్, ఏఈపి సుధాకర్ సబ్ ఇంజనీర్ రాజు, సిబ్బంది రాజయ్య, స్వామి, బాలు, కిష్టయ్య, ధరావత్ సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాగ్దేవి క్యాంపస్ లో ఈ సబ్మిట్ 6.0

### అధ్యక్షులు దేవేందర్ రెడ్డి ముఖ్య పరిపాలన అధికారి సత్యపాల్ రెడ్డి

వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 25 ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ నగరంలోని 17వ డివిజన్ పరిధిలో గల ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటలో గల (విశ్వంబర ఎడ్యుకేషనల్ సొసైటీ) వాగ్దేవి క్యాంపస్ లో ఈనెల 26న బుధవారం రోజున (నేడు) వాగ్దేవి క్యాంపస్ లో ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు వాగ్దేవి విద్యాసంస్థల వ్యవస్థాపకులు అధ్యక్షులు చందపట్ల దేవేందర్ రెడ్డి, ముఖ్య పరిపాలన అధికారి చందుపట్ల సత్యపాల్ రెడ్డి లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వరంగల్ విద్య ఆవిష్కరణలకు కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని వ్యవస్థాపకతను ప్రేరేపించడం, ప్రాంతీయ వృద్ధిని ప్రోత్సహించడం స్థానిక ప్రతిభకు మద్దతు ఇవ్వడం ఈసమ్మిట్ లక్ష్యమని వారు పేర్కొన్నారు. బలమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, ఆవిష్కరణలను పెంపొందించడం, ఔత్సాహిక వ్యవస్థాపకుల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం ప్రధాన దర్శకత అన్నారు . ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం వాస్తవ ప్రపంచ వ్యవస్థాపక సవాళ్ల పరిష్కారాలను పరిష్కరించడం. పరిశ్రమ నిపుణులు, పెట్టుబడిదారులు మార్గదర్శకులతో నెట్‌వర్కింగ్. వర్క్‌షాప్‌లు, నిధుల అవకాశాలు స్టార్టప్ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎస్యుఎం జువి వాగ్దేవి ఇంక్యుబేషన్, బిజినెస్ యాక్సిలరేటర్ ( విఐబిఏ) నిర్వహిస్తున్నాయి, ఇది దూరదృష్టి గల వ్యవస్థాపకులు, పరిశ్రమ నాయకులు ఆవిష్కర్తలను ఒకే వేదిక కిందకు తీసుకువచ్చే ఒక మైలురాయి కార్యక్రమంగా పేర్కొన్నారు. వక్తలు పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, ఫిజియోథెరపీ, డిగ్రీ విద్యార్థులు, యువ ఇంజనీర్లు ఆవిష్కర్తలకు భావనలను అందించగలరని తెలిపారు. హాజరైనవారు ఒకే ఆలోచన కలిగిన ఆవిష్కర్తలతో సంబంధాలను ఏర్పర్చుకోవచ్చని వారు సూచించారు. విజయవంతమైన వ్యవస్థాపకుల నుండి నేర్చుకోవచ్చు, అంతేకాకుండా వారి ఆలోచనలను మెరుగుపరచుకోవచ్చు, అభిప్రాయాన్ని పొందవచ్చు, సంభావ్య నిధులను పొందవచ్చు వర్క్‌షాప్‌ల ద్వారా వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునని సూచించారు. భారతదేశం తెలంగాణ ప్రభుత్వాల నుండి అనేక మంది ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ సీఈవోలు డైనమిక్ నాయకులు, ఆలోచనల ఉత్పత్తి, ప్రభుత్వ విధానాలు పథకాలతో నెట్‌వర్కింగ్, నిధుల అవకాశాల కోసం ప్రేరణ పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వాగ్దేవి బొల్లికుంట క్యాంపస్‌లో ప్రత్యక్ష సంగీత సాంస్కృతిక కార్యక్రమాలతో ముగించనున్నట్లు చందపట్ల దేవేందర్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి లు పేర్కొన్నారు.

## సాఫీగా సాగిన సొసైటీ సంఘం సర్వసభ్య సమావేశం

### సభ్యుల సహకారంతోనే మరింత అభివృద్ధి

### సంఘం అధ్యక్షులు రవీందర్ గౌడ్



ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో ఉన్న " ది" విశాల సహకార సంఘం 70వ వార్షికోత్సవ మహాసభను సర్వసభ్య సమావేశాన్ని అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగించగా సీఈఓ జనగాని తిరుపతి సహకార సంఘ అభివృద్ధికి సంబంధించిన లావాదేవీలను సభ్యుల ముందు ఉంచి వివరాలను చదివి వినిపించగా అనంతరం సభ్యులు కొన్ని ప్రశ్నలు అడగగా సమాధానం ఇచ్చిన తర్వాత డైరెక్టర్లు వారి యొక్క స్థానంలకే పరిమితం కాగా అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ సభ్యులు వేసిన ప్రశ్నలకు సానుకూలంగా స్పందించి సమాధానమిచ్చారు రైతులు అడిగిన ప్రశ్నలకు ఇంతకుముందు ఉన్న పాలకవర్గ సొత్తు పై రికవారి కోర్టు సంబంధించిన విషయాలపై ప్రశ్నించగా వాటి విషయంలో జాప్యం కాలేదని కోర్టు పని కోర్టు చేస్తుందని కొన్ని వసూలు చేసి మిగతావి కూడా వసూలు చేసి తీరుతామని అనగా మినరల్ ప్లాంట్ విషయంలో పెస్టిసైడ్ పెస్టిసిడ్ సంబంధించిన లావాదేవీలు సభ్యుల ముందు వినిపించి వాటి విషయంలో ప్రస్తుతం సంఘం అభివృద్ధి భాటలో నడుస్తుందని రెండు కోట్ల వరకు ఆదాయాన్ని సంపాదించామని సంఘ సభ్యుల ఆధ్వర్యంలో రవీందర్ గౌడ్ తెలిపారు సభ్యులు డైరెక్టర్లు సహకరించి నట్లయితే సహకార సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని ఇంతకుముందున్న పాలకవర్గం సంఘాన్ని ఫలదీకరణం చేశారని" సీ "గ్రేడ్ కు పడిపోయిన సంఘాన్నిఖి ఏఖి గ్రేడ్ కి తీసుకొచ్చిన. ఘనత ప్రస్తుత పాల క వర్గం దే అని ఈ సంధర్భంగా గుర్తు చేశారు.... ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ తో పాటు ఉపాధ్యక్షులు శేషగిరి డైరెక్టర్లు బరీదుల రాజిరెడ్డి ముప్పు .మహేందర్ కాగితాల. శ్రీనివాస్ కృష్ణమూర్తి. మంతుర్థి సమ్మయ్య పోశయ్య సూరయ్య ఏడేల్లి సంధ్య మేకల.స్వరూప. ...మొదలగువారు డైరెక్టర్లు





## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు రుణపడి ఉంటాం

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలంలోని దామెర గ్రామంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు దామెరకు దాదాపుగా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ఏర్పాటు చేసి మంగళవారం రోజున ప్రారంభించినట్లు గ్రామ అధ్యక్షులు రామ్ సింగ్ అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దామెర గ్రామానికి సిసి రోడ్ల ను ఏర్పాటు చేసుకోవడం కోసం దామెరకు నిధులను ఏర్పాటు చేయగా మంగళవారం రోజున 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ఏర్పాటు చేశామని సందర్భంగా అన్నారు ఈలాంటి రోడ్లు కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని ఈ సంధర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు ఇంద్రసేనారెడ్డి తాజా మాజీ గొర్రె ఆధాము ఎంపీటీసీ చల్ల రమణారెడ్డి కడారి రాజేందర్ సాతురి ప్రభాకర్ డాక్టర్ రమేష్ బాబు కడారి సుధీర్ కుమార్ రోడ్డ సురేష్ మద్దే .రాములు గొర్రె సుక్క కొమురయ్య తోట రవి. ఆటో భాపురావు మాంతుర్తి సమ్మ య్య తో పాటు ఏ ఈ ఉమ మహేశ్వర్ హాజరైనారు ...

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా చిదురాల వెంకటేష్

### హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి కులాస్తులు

ప్రభాత వార్త ఎల్కాతుర్తి



ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రాపద్మశాలి నేత చిదురాల వెంకటేష్ ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కార్యదర్శి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు. విర మోహన్ మీడియాకు తెలిపారు వారు మాట్లాడుతూతక్షణమే ఈ నియామకం అమలులోకి వస్తుందనీ గత కొన్ని సంవత్సరాలు గా పద్మశాలి సమాజ సేవలో చిదిరాల వెంకటేష్ సేవా చేశారని వారి సేవాకు తగ్గ ఫలితం దక్కిందని ఈ సంధర్భంగా అన్నారు ఈ పదవి తో మరింత భాధ్యత పెరిగిందనీ అన్నారు వెంకటేష్ మాట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం పెద్దల ఆశీస్సులతో ముందుకు వెళ్ళి అభ్యుదయానికి కృషి చేస్తాని ఈ సంధర్భంగా అన్నారు.

## భరోసా షీ టీం కేంద్రాలను సందర్శించిన క్రైమ్స్ డిసిపి

వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త



వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డిసిపి గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బి జనార్ధన్ మంగళవారం రంగంపేటలోని భరోసా మరియు షీ టీం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సువర్ణ, సుజాతలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం లైంగిక దాడులకు గురైన మహిళలు బాలికలు యువతలకు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను రెస్పెక్టర్ సువర్ణ డిసిపికి వివరించారు. అలాగే షీ టీం పనితీరు తో పాటు మహిళల భద్రత కోసం తీసుకున్న చర్యలు అలాగే చర్యలపై ప్రజలకు అవగాహన కోసం చేపడుతున్న కార్యక్రమాలపై ఇన్స్పెక్టర్ సుజాత డిసిపికి వివరించారు.

# జనగామ వార్త

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మంగళవారం స్టేషన్ఘన్పూర్‌లోని ఈఆర్ఎల్ గార్డెన్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రంజాన్ పండగ పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో నెల రోజులు ఉపవాస దీక్షలు చేపడతరన్నారు. రంజాన్ పండగ ముస్లింల జీవితాలలో కొత్తదనం నింపాలని కోరుకుంటూ ఇఫ్తార్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు ముస్లింలు, కలెక్టర్ తో పాటు శాసనసభ్యులు కడియం శ్రీహరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో ఆర్డిఓ డి.ఎస్.వెంకన్న, తాసిల్దార్ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఇఫ్తార్ నిర్వాహకులు యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంతో దాహార్తిని తీర్చుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ప్రజలు చలివేంద్రాలను వినియోగించుకొని దాహార్తిని తీర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయ మెయిన్ గేట్ వద్ద సెర్ప్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యచే చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ పనుల నిమిత్తం, అలాగే కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు వేసవి తాపం నుంచి సేద తీరేందుకు వీలుగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ చలివేంద్రాన్ని వినియోగించుకొని తమ దప్పికను తీర్చుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు కలెక్టర్ మంచి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, ఎల్డీఎం శ్రీధర్, సమాఖ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పర్యవేక్షణ

**- 25శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామటౌన్, మార్చి 25 ప్రభాతవార్త :*



జనగామ పురపాలిక పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్‌ల క్రమబద్ధీకరణ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్‌ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. అలాగే స్థానిక మూడో వార్డులో ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన ఓ దరఖాస్తుదారుడి ప్లాట్‌ను సందర్శించి, పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీ కరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.80లక్షలు

*బచ్చన్నపేట, మార్చి 25 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలం కొడ్వటూరు శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు జరుపగా రూ.3,80,145 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో వంశి తెలిపారు. మంగళవారం సిద్దేశ్వరస్వామి ఆలయంలోని హుండీలను లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకట్ లక్ష్మి, ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, పాలకవర్గ సభ్యులు చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు అర్చక సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌లో జాబ్‌డ్రైవ్

*జనగామటౌన్, మార్చి 25 ప్రభాతవార్త :*



స్థానిక ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జనగాం అటానమస్‌లో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్(టీఎస్‌కెసీ), కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేసెమెంట్ సెల్, ఫాక్స్ కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జాబ్ డ్రైవ్‌ను మంగళవారం ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 3.00వరకు నిర్వహించారు. జాబ్‌డ్రైవ్‌లో 51మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 20మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ.నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల బాటకు పరిష్కారం

*బచ్చన్నపేట, మార్చి 25 ప్రభాతవార్త :*

ప్రజల రవాణా సౌకర్యాలకు విఘాతం గురిచేసి సమస్య చేయకూడదని తాహసిల్దార్ ఎన్‌టి. ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం బండానాగరం గ్రామంలో దాదాపు 100 సంవత్సరాల నుండి నడుస్తున్న బాటకు సిద్ధులు అనే రైతుముళ్ళ కంప వేయటం వలన ఆ గ్రామస్థులు సోమవారం ప్రజావాణి లో దరఖాస్తు చేయగా రెవెన్యూ శాఖ ఆర్ఐ రెవెన్యూ శాఖ సిబ్బందితో కలిసి వెళ్ళి సిద్ధులుతోపాటు గ్రామస్థులతో మాట్లాడి వేసిన ముళ్ళ కంపని తొలగించి సమస్య పరిష్కరించారు.

## కష్టపడితే సాధించలేనిది ఏదీలేదు

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*నర్మెట, మార్చి 25 ప్రభాతవార్త :*



విద్యార్థులు బాగా చదువుకొని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని, వారు కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించిన ఆయన తరగతి గదులను, డార్మెటరీ గదులను టాయిలెట్స్‌ను, పాఠశాల పరిసరాలను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా మెనూప్రకారం భోజనాలు అందుతున్నాయా, శుభ్రంగా వండి వడ్డిస్తున్నారా మౌలిక వసతులు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల గదులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రమైన వంటను మెనూ ప్రకారమే అందించాలని, విద్యార్థులను 100శాతం ఉత్తీర్ణత దిశగా చదివించాలని హెచ్‌ఎం భూక్య కిష్టకు ఆయన సూచించారు. కార్యక్రమంలో డిటిఈఓ ప్రేమ కళ, జిసిడివో గౌసియా బేగం, తాసిల్దార్ వెంకట రామానుజాచార్యులు, ఎంపీడీవో అరవింద్ చౌదరి, ఎమ్మార్ఐ సింగారపు సాయిబాబా, కార్యదర్శి కందకట్లశ్రీధర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మండలపరిషత్‌ను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

*తరిగొప్పుల, మార్చి 25 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని మంగళవారం జెడ్పి సీఈఓ మాధురి కిరణ్ చంద్ర షా అకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ప్రజాపాలన దరఖాస్తుల కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులలో తప్పులు దొర్లిన అర్హులైన లబ్ధిదారులను అసౌకర్యాలకు గురి చేయకుండా తప్పులను సరిచేసి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని గ్రామ కార్యదర్శులు అందరూ గ్రామాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాలలోని శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో నివసించే వారిని పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి అందులోకి తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్, ఎంపీడీవో దేవేందర్, కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామి పనులను రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలి

నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధిహామి పనులను వేగంగా చేసి వలసలను నిరోధించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉపాధిహామి సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నమిండ్ల స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జీ.నాగయ్య మాట్లాడుతూ ఉపాధిహామీని కేంద్ర ప్రభుత్వం రోజు రోజుకు నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికులకు కుదించే చర్యలను చేపట్టడమే కాకుండా ఉపాధిహామి జాబ్ కార్డులను ఏరి వేసే చర్యలను చేపట్టి గ్రామాల్లోని ఉపాధి కూలీలను పనికి దూరంగా చేసే చర్యలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం



చేపడుతుందని అదే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చెరువు పూటిక పనులను చేపట్టకూడదని చెరువుల్లో కూలీలు పని చేయకూడదని నిర్ణయిం చేయడం మూలంగా గ్రామాల్లో కూలీలు మరెక్కడ పని చేయగలుగుతారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉపాధి కూలీలను పనులకు దూరం చేసే విధంగా ఉపాధిహామి నిధుల కోతగాని పని ప్రదేశాల్లో ఎస్ఎంఎస్లు పంపడం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండల్లో పనిచేయాలని నిర్ణయాలు అలాగే ఉపాధిహామి చట్టం వచ్చినప్పుడు ఉన్నటువంటి అనేక సౌకర్యాలు మంచినీళ్ల టెంట్లు పిల్లలను ఎత్తుకోవడానికిత ఆయాలను గాయాలయితే మెడికల్ కిట్లు పనిచేసిన కూలీలకు గడ్డపార పారాలు అనేక రకాలైన వసతులు ఉండేవని కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సౌకర్యాలు అన్నిటిని కోత విధిండమే కాకుండా వేతనాలు దారుణంగా పడిపోయి 100, 50 రూ. మాత్రమే పడుతున్నాయని దీని వల్ల ఉపాధి కూలీలు పనిచేయాలని ఆలోచన నుండి ఈ పనికి వెళ్లకూడదని ఆలోచే విచ్చేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి చర్యలు ఉంటున్నాయని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచడంతో పాటు, కూలీ ప్రదేశాల్లో అన్ని రకాల వసతులు కల్పించాలని వారు డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు పుచ్చకాయల నరసింహారెడ్డి, ఇస్లావత్ రవినాయక్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మెప

దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావికి చెందిన గిన్నె సారయ్య అనారోగ్యాంతో మృతిచెందారు. మంగళవారం మెపా ఎంప్లాయిస్ ప్రొఫేషనల్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ముదిరాజ్ కుటుంబానికి సకాలంలో మెపా అండదండగా ఉంటుందన్నారు. మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు దొంతరబోయిన నగేష్, మండల ప్రధాన కార్యదర్శి జెటబోయిన రాజేందర్, ముత్యాల స్వామి, కొలువుల రాజమల్లు, జెటబోయిన రాజు, పిట్టల రాజమల్లు, పులి నాగరాజు, గొర్రె రాంబాబు, అశోక్, నాగమల్లు, బోల్ల రాంబాబు, చంద్రమౌళి, గిన్నె శ్రీను, మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చండి

నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రేషన్ డీలర్లకు తమ మేనిఫెస్టోలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇస్తామన్నా హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అద్యక్షులు పంజాల వెంకట్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మండల గ్రామ జిల్లాలోని డీలర్లకు గౌరవ వేతనాలు రూ. 5వేలు, క్వింటాకు 300 రూపాయలు కమీషన్ ఇస్తామని చెప్పారు కాంగ్రెస్ గత ప్రభుత్వంలో తొమ్మిది రకాల సరుకులను రేషన్ ద్వారా ప్రజలకు అందించి ప్రజల యొక్క అభిమానాన్ని పొందారని తరువాత తెలంగాణ రాష్ట్ర సమితి 10 సంవత్సరాల కాలంలో రూపాయి కిలో బియ్యం చొప్పున పంపిణి చేయడం జరిగింది. అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ సుమారు 18 నెలల పరిపాలన కావస్తున్నా కూడా రాష్ట్రంలోని రేషన్ డీలర్లకుఎ ఇచ్చిన హామీని నెరవేర్చలేదని వచ్చే ఉగాధి నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా పనిచేస్తున్నటువంటి రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గత ప్రభుత్వం అలాగే ప్రజలకు ఉపయోగపడే తొమ్మిది రకాల వస్తువులను అందించాలని, రాష్ట్రములో రేషన్ డీలర్లు ఎన్నో ప్రయాసలు కూర్చి ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని సరఫరా చేయాలని ప్రతి డీలర్‌కు నెలకు రూమ్ రెంటు ఒక వర్కర్‌కు జీతం, ఒక నెలలో 20 రోజులు బియ్యం పంపిణి చేసే క్రమంలో దుమ్ము దూళి ఎన్ని ప్రయోజనాలు కూర్చి తమ ఆరోగ్యాన్ని పాడైన కూడా ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకి అందుబాటులో ఉండి సేవ చేస్తున్న రేషన్ డీలర్ల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక డిమాండ్ చేస్తుందన్నారు.

## దొంతి అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలు

నెక్కొండ, మార్చి 25, ప్రభాతవార్త

మండల కేంద్రం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ వమిళా అధ్యక్షురాలు రామారపు శిరీష,రాము, మండల అధ్యక్షురాలు నాగేంద్రమ్మ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, కొల్లి సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, గుండ్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్ల శివకుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## శ్రీరామలింగేశ్వర ఆలయంలో వాటర్ ట్యాంకును ప్రారంభించిన చైర్మన్

నెక్కొండ, మార్చి 25, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును శ్రీరామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. శ్రీరామాలయంలో దాతల సహకారంతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినటువంటి వాటర్ ట్యాంక్, నీటి కుళాయిలను ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. వాటర్ ట్యాంక్ పిల్లర్‌ను నిర్మించినటువంటి దాత పడాల శేఖర్‌రెడ్డికి శ్రీరామాలయం పాలకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉగాధి శ్రీరామనవమి పర్వదినాలను పురస్కరించుకొని జరిగే ఉత్సవాలను శ్రీరామాలయాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఆలయ అర్చకులు బి.వి.ఎన్ శాస్త్రి, కాంగ్రెస్ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, రామాలయం కమిటీ మెంబర్ కొత్తకొండ గణేష్, దాత పడాల శేఖర్‌రెడ్డి, ముప్వ వెంకటేశ్వరెడ్డి, వజ్రాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు అభియుక్త్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకు మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే చెన్నారావుపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, ఆవుల రాములు, మహబూబ్‌సింగ్‌రాథోడ్, అమిరోద్దిన్, వీరన్ననాయక్, విజేందర్, సంపత్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో దొంతి అవియుక్త్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లబెల్లి, మార్చి 25, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, శాసన సభ్యులు దొంతి మాధదవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్‌రెడ్డి జన్మదిన వేడుకలు నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్స్ పంపిణి చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అవోక్, ఇస్తారు. శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బావుసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, మామిండ్ల కొమురారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్‌గౌడ్, జంగిలి మోహన్, వెంగళదాసు రమేష్, బైరి వెంకటేశ్వర్లు, తోట రాజు, మామిండ్ల పోశాలు, నాయకులు బత్తిని మల్లయ్య, పోగుల కుమారస్వామి, చిట్యాల ఉపేందర్‌రెడ్డి, ముస్కు పోషాలు, వైనాల పవన్, ఇమ్మడి కుమారస్వామి, అర్షం యాకయ్య, గదం రమేష్, ఐరవేణి శ్రీకాంత్, బొడ్డుపెల్లి అనిల్, మచ్చిక మహేష్, ఆంగోలు రఘు, వడ్లూరి రాజేష్, అత్తె నవీన్, భూక్య నాగరాజు, బైరి రమేష్, కాదురు దామోదర్, ఆకుల సతీష్, పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడు మృతి

నెక్కొండ, మార్చి 25, ప్రభాతవార్త

మనస్థాపంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని పిట్టకాలబోడుతండాలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం పిట్టకాల బోడు తండాకు చెందిన ధరావత్ గణేష్ అలియాస్ సిద్దు మేఘ్యా(లేటు) వయసు (22) లంబాడ వృత్తి వ్యవసాయం, అనునతడికి అందజా ఒక నెల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. గత కొన్ని రోజుల నుండి ఆ ప్రేమ వివాహమై కుటుంబం ఇరు కుటుంబాలకు చిన్న చిన్న గొడవలు జరగగా మనస్థాపం చెంది గణేష్ రోజున గడ్డి మందు తాగి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతిచెందినట్లు వారు పేర్కొన్నారు.

జయశంకర్ వార్త

# అవినీతికి పాల్పడ్డ జిల్లా మత్స్యశాఖ అధికారి ని సస్పెండ్ చేయాలి

**గణపసముద్రం సరస్సుమత్స్య సొసైటీ అధ్యక్షుడు మల్లవేని రాజు డిమాండ్**

**మత్స్యశాఖ అవినీతిపై ఎమ్మెల్యే గండ్ర అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల సొసైటీ హర్షం**



*గణపురం మార్చి 25 ప్రభాతవార్త*

గణప సముద్రం సరస్సులో చేప పిల్లల విత్తనాలు వేయకుండానే వేసినట్లు దొంగ బిల్లులు సృష్టించి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాశ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని గణప సముద్రం సరస్సు మత్స్య సొసైటీ అధ్యక్షులు మల్లేవేని రవి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో!! ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గణప సముద్రం చెరువుకు ప్రభుత్వం తరఫున 8 లక్షల 30 వేల చాప పిల్లలు మంజూరయ్యాని అన్నారు. ఈ క్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సంబంధిత కాంట్రాక్టర్ తో!! మిలాఖత్ అయి కేవలం లక్ష 30 వేల చేపలు మాత్రమే చెరువులో పోయడం జరిగిందని అన్నారు. మిగతా చేప పిల్లలు పోయకుండానే బిల్లులు సృష్టించి అవినీతికి పాల్పడ్డట్లు తెలిపారు. ఈ విషయంగా జిల్లా అధికారి అవినాష్ ను చెరువులోకి చేప పిల్లలను పోయాలని పలుమార్లు జిల్లా మత్స్యశాఖ అధికారిని అడిగిన స్పందించకుండా తెల్ల కాగితాలపై సంతకాలు చేపిస్తూ పాలకవర్గాన్నే బెదిరింపులకు గురి చేశాడన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. దృష్టికి ఆధారాలతో తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చేప పిల్లల పంపిణీ పై వివరాలను ఇవ్వాలని అడిగిన ఇవ్వకుండా దాటవేయడం జరిగిందన్నారు. దీంతో తాము హైదరాబాద్ లోని మత్స్యశాఖ కార్యాలయం నుండి అవినీతి అక్రమాలు జరిగిన వివరాలన్నింటిని ఆధారాలతో సేకరించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. మత్స్య శాఖ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన జిల్లా అధికారి అవినాష్ ను వెంటనే సస్పెండ్ చేసి, అక్రమాలకు పాల్పడిన చేప పిల్లలకు డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సత్యనారాయణరావు. కు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సత్యనారాయ ణరావుకు గణప సముద్రం సరస్సు మచ్చ సొసైటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలభద్రయ్య. మల్లవేని సారంగం. కోల నర్సయ్య. మల్లవేని రవి. తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్‌ను విజయవంతం చేయాలి

**బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు**

*గణపురం మార్చి 25 ప్రభాతవార్త*



నేడు మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై నిర్వహించనున్న వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిదర్ రెడ్డి హాజరుకానున్నట్లు నవీన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సబ్ కి యోజన సబ్ కి వికాస్ కింద ప్రణాళికలు రూపొందించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జిల్లాలో సమగ్ర ప్రణాళికా అమలుకు సంబంధించి “సబ్ కి యోజన సబ్ కి వికాస్“ కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోసబ్ కి యోజన సబ్ కి వికాస్“ కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపకల్పనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ప్రణాళికలు రూపకల్పనపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా మరియు మండల స్థాయిలో ప్రణాళికా రూపకల్పన ఎంతో కీలకమైనదని, ఇందులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచి ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు. అంతేకాక, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఆయా ప్రణాళికలు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా ఉంచుకుని రూపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, స్థానిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఒ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు , ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ కు ఎంపికైన ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి వర్షిత్

*గణపురం మార్చి 25 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి ఈ .వర్షిత్ నవోదయ సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతూ నవోదయ పోటీ పరీక్షలు హాజరై , వెలువడిన ఫలితాల్లో మామునూరు నవోదయ కు సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవోదయ సీటు సాధించిన వర్షిత్ కు కరస్పాండెంట్ కృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, పబ్బుశంకర్ గౌడ్, జగన్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

## ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*కాటారం, మార్చ్ 25, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వైద్య శాఖలో పనిచేసే ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించేలా సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి కోరారు. ఆశా కార్యకర్తలకు రూ. 18 వేల తో ఫిక్స్డ్ జీతం చెల్లించాలని అదే విధంగా పీఎఫ్, ఈఎస్ఐతో పాటు రూ. 50వేల ఇన్సూరెన్స్ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ మేరకు కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, జయప్రద, పద్మ, రమాదేవి, లత, సమ్మక్క, స్వరూప రాణి, లక్ష్మి, నాగమణి, స్వరూప, వసంత, శైలజ, పార్వతి కాంత, జ్యోతి, లక్ష్మి, శారదలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సెలూన్లు కు వ్యతిరేకంగా జిల్లా సెలూన్ షాపుల బంద్ పిలుపు




*భూపాలపల్లి రూరల్, మార్చి 25, ప్రభాతవార్త:*

ప్రైవేట్ కార్పొరేట్ సెలూన్ లకు నిరసనగా జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా లోని సెలూన్ల షాప్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంజూరు నగర్ ప్రాంతంలో పిన్స్ అండ్ బ్లూస్ మెన్స్ బ్యూటీ పార్లర్ అనే కార్పొరేట్ సెల్లును ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది దీనికి నిరసనగా భూపాలపల్లి పట్టణ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా సెలూన్ షాపులు బంద్ పెట్టి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు వీరికి మద్దతుగా ఈరోజు జయశంకర్ జిల్లా కమిటీ మరియు మండల కమిటీల ఆధ్వర్యంలో రేపటి రోజున నాయిబ్రాహ్మణ సెలూన్ షాపుల బందు పిలుపును ఇవ్వడం జరిగింది. కావున జయశంకర్ జిల్లాలోని నాయి బ్రాహ్మణులు అందరూ వారి వారి మండల కేంద్రంలో మండల కమిటీ పిలుపుమేరకు మండల

## ప్రమాదాల నివారణ కోసం ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మరియు ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నం కాకుండా ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయంలోనే ఇసుక లారీలు రోడెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, మరియు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హోల్డింగ్ పాయింట్స్ లో చెక్పోస్టుల్లో ఇసుక లారీలు నిలిపిఉంచి, సమయపాలన ప్రకారం నడుచుకోవాలని పేర్కొన్నారు. ఇసుక లారీల ట్రాఫిక్ నియంత్రణకు రేగొండ కాటారంలో రెండు చెక్పోస్ట్ మరియు హోల్డింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని రేగొండలో ఎంటి ( ఖాళీ ) లారీలు, కాటారంలో ఇసుక లోడ్ లారీలు, పోలీసుల నిర్దేశిత సమయపాలన ప్రకారం నడుచుకోవాలని, ఉదయం, సాయంత్రం సమయపాలన పాటించాలని అన్నారు. రోడ్డుపై వాహనాలు ఆపి ఉండడం మూలంగా ప్రమాదాలు జరుగుతుండడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డుపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా 24 గంటలు పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేశామని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణ, ఓవర్ స్పీడ్, పార్కింగ్ విధానం తదితర అంశాల అంశాలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు జిల్లాలో కట్టుదిట్టంగా ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్నామని, ఇసుక లారీ డ్రైవర్లు సైతం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## నవోదయ కు ఎంపికైన వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థిని

*చిట్యాల, మార్చి 25 ప్రభాతవార్త :*



మండలంలో ని శ్రీ వివేకానంద పబ్లి స్కూల్ విద్యార్థిని అచ్చ హన్సిక నవోదయ సీటు సాధించిన ట్లు కరస్పాండెంట్ గోళ్ళ సతీష్ తెలిపా రు. గోపాలపురం గ్రామానికి చెందిన హన్సిక తమ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతూ నవోదయ పోటీ పరీక్షలు రాసినట్లు చెప్పారు. ఈరోజు వెలువడిన ఫలితాల్లో హన్సిక నవోదయ కు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా నవోదయ సీటు సాధించిన హన్సిక ను కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి ధరఖాస్తుల స్వీకరణ

**-మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి25,(ప్రభాతవార్త):



వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి మహిళా రైతుల నుండి ధరకాస్తులను స్వీకరించడం జరుగుతుందని మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరువతి రెడ్డి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ 2024-25కు గాను వివిధ వ్యవసాయ పనిముట్లకు మహిళా రైతులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తు చేసుకునే మహిళా రైతులు వారి పేరుమీద పట్టాపాస్‌బుక్, ట్రాక్టర్ పనిముట్ల కొరకు అయితే ట్రాక్టర్ ఆర్.సి, ఆధార్‌కార్డు జీరాక్స్, ధరకాస్తు ఫారం నింపి రైతువేధికలో మండల వ్యవసాయ అధికారికి అందజేయాలన్నారు. మహిళా రైతుల్లో సన్నా, చిన్నకారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందని, 50శాతం సబ్సిడికి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం కింద మహబూబాబాద్‌లో పవర్(స్ప్రేయర్లు-5(జనరల్4, ఎస్సి 1), బ్యాటరీ (స్రేయర్లు-5(జనరల్ 4, ఎస్సి 1), రోటోవేటర్స్-4(జనరల్ 2, ఎస్సి 1, ఎస్టి1), కల్టివేటర్/ఎంబి ప్లవ్/డిస్క్ హారో-3(జనరల్ 3), బండు ఫార్మర్-2(జనరల్ 1, ఎస్టి1), గడ్డికట్టలు చుట్టే యంత్రం-1(ఎస్టి) పథకంలో ఉన్నాయని అర్హులు ఈ నెల 27లోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మార్కెట్‌లో సరకు తడువకుండా టార్పలిన్‌ల అందజేత

**-వర్ష సూచనతో అప్రమత్తమైన మార్కెట్ సిబ్బంది**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి25,(ప్రభాతవార్త):



మహబూబాబాద్‌లో మంగళవారం సాయంత్రం వర్షం వచ్చే సూచన కనబడడంతో వ్యవసాయ మార్కెట్ కు వచ్చిన రైతులు తమ పంట సరకు తడుస్తుందోనని ఆందోళన చెందడంతో వెంటనే అప్రమత్తమైన మార్కెట్ కార్యదర్శి షంషీర్ మార్కెట్ సిబ్బందితో రైతులకు టార్పలిన్‌లు అందజేశారు. దీంతో రైతులు టార్పలిన్‌లను తమ తమ సరకులపై కప్పి ఊపిరిపీల్చుకున్నారు. మార్కెట్‌లో సరిపడ షెడ్లు లేకపోవడంతో రైతులు తమ సరకులను మార్కెట్‌లోని ఖాళీ స్థలంలో పోయడంతో వడగాండ్ల వర్షాలకు బిక్కుబిక్కు మంటూ ఉండాల్సి వస్తుందని, మార్కెట్‌లో షెడ్లు పెంచాలని రైతులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ రవీందర్‌రావును కలసిన మైనార్టీ నాయకులు

మహబూబాబాద్ టౌన్,మార్చి25,(ప్రభాతవార్త):



ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా ఆఫ్రికా పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావును మంగళవారం వారి నివాసంలో మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్‌పాషా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆఫ్రికా పర్యటన అనుభవాలు, విశేషాలు, అక్కడి ప్రజల స్థితిగతులు, పాలనసరళి వంటి అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, ఎం.డి అమీర్‌ఖాన్, ఫజల్, మార్నేని రఘు, మడత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు ప్రారంభం

కురవి,మార్చి25,(ప్రభాతవార్త):



మండలంలోని నేరడ గ్రామంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సిసి రోడ్డును వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ మంగళవారం ప్రారంభించారు. వారి వెంట నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,మార్చి25,(ప్రభాతవార్త):




విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మండలంలోని తానంచెర్ల శివారు తోపులతండాకు చెందిన తేజావత్ శ్రీధర్‌కుమార్ పాట్నాపట్టణంలో ఎన్ఐటి సీటు సాధించినందున రూ.80వేలు విలువచేసే ల్యాప్‌టాప్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా నిరంతరం కృషిచేయాలన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా కన్న తల్లిదండ్రులను, పుట్టిన ఊరును మరువరాదన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

మరిపెడ,మార్చి25,(ప్రభాతవార్త):



త్వరలో జరుగనున్న స్థానిక ఎన్నికల్లో బిఎస్పి పార్టీ నాయకులు సత్తా చాటాలని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ప్రయోజనాల కొరకు పనిచేయాలన్నారు. గ్రామస్థాయిలో కేంద్రం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియపరుచాలని, ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రతి బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను వివరిస్తూ ముందుకు వెళ్లామన్నారు. బాషిపంగు మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్, జిల్లా ఇంచార్జ్‌లు విజయకాంత్, అభినాయక్, జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, ఎడ్ల శ్రీను, తగరం నాగన్న, నగేష్; మహేందర్, సువార్త, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

మరిపెడ,మార్చి25,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించే కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం విస్తృత సాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కెవిపిఎస్ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో పూలే, అంబేద్కర్ జన జాతర, కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాట కార్యాచరణ అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త



# పాత గొడవల్లో వ్యక్తికి ఒక సంవత్సరం జైలుశిక్ష

మహబూబాబాద్ బ్యూరో,మార్చి25,(ప్రభాతవార్త):

మహబూబాబాద్‌లోని పెద్దతండా, అమనగల్ గ్రామానికి చెందిన పర్తియ పొలం పనులు చేస్తుండగా తన పొలం ప్రక్కనే ఉన్న ఇస్లావత్ శ్రీకాంత్ పాత పగలు మనసులో పెట్టుకొని రాయితో కొట్టి గాయపరిచారని పిర్యాదు చేయగా అప్పటి ఎస్సై రమేష్‌బాబు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించగా అట్టి కేసులో అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ యం.తిరుపతి నిందితుడు శ్రీకాంత్‌కు ఒక సంవత్సరం జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. కేసును నడిపించిన ఏపిపి జయలత, కోర్టు కానిస్టేబుల్ సురేష్, కేసు ట్రయల్ నడిపించే విధంగా సహకరించిన ఎస్సై దీపికలను పై అధికారులు అభినందించారు.

# వీరభద్రస్వామి ఆలయ హుండి లెక్కింపు

కురవి,మార్చి25,(ప్రభాతవార్త):



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి, అమ్మవారి హుండి గత సంవత్సరం డిసెంబర్ 12 నుండి ఈ నెల 24వరకు మంగళవారం ఉదయం లెక్కింపు చేపట్టినట్లు ఆయల ఈవో సత్యనారాయణ తెలిపారు. హుండి లెక్కింపులో స్వామివారి ఆదాయం 31,37,667, అమ్మవారి హుండిలో రూ.9,97,378 రాగా మొత్తంగా 41,35,045/- ఆలయ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. హుండి లెక్కింపు పర్యవేక్షకులుగా ఆర్.సమత వ్యవహరించారు. ఆలయ చైర్మన్ కొర్సు రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, శక్యనాయక్, ఉప్పలయ్య, జనార్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, సంజీవరెడ్డి, ఉమాశంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

పర్వతగిరి, మార్చి 25, (ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలో పైలెట్ ప్రాజెక్టులో సెలెక్ట్ ఐన జమాల్‌పురం గ్రామంలో మరికొన్ని ఇళ్లకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను కనకయ్యయాదవ్ చేతుల మీదుగా ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో జమాల్‌పూరం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను కనకయ్యయాదవ్‌తో పాటు, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ బైరబోయిన సదయ్య, కారింగుల రాధిక, గోదారి నరేష్, ల్యాదెల్ల హేమంత్, గడ్డం రంజిత్, పిడుగు లింగయ్య, అడ్డూరి సోమయ్య, వడ్లకొండ సారమ్మ, బెల్లకొండ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యావనరుల కేంద్రం కార్యాలయానికి బీరువా బహూకరణ

పర్వతగిరి, మార్చి 25, (ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని భూర్గుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్ మండల విద్యావనరుల కేంద్రం(ఎంఆర్‌సి) కార్యలయానికి బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ బీరువాను బహూకరించినందుకు అభినందనలు తెలిపారు. మడత శ్రీనివాస్ మంచి అంకిత భావం గల ఉపాధ్యాయుడు అని మరియు సామాజిక స్పృహ, సేవా దృక్పథం ఉన్న వ్యక్తి అని అన్నారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే వ్యక్తిత్వం గల ఉపాధ్యాయుడని అన్నారు. ఈ కార్యక్రమలో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టార్ పాక రమేష్, జడ్పిహెచ్ చౌటపల్లి ప్రధానోపాధ్యాయులు ఆచార్య, ప్రద్యుమ్న, ఎమ్మార్సి సిబ్బంది ఎంఐఎస్ శిల్ప, సీసీవో జయరాజ్, సీఆర్‌పిలు ప్రవీణ్, శ్రీనివాస్, భూర్గుమల్ల పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత కేసు నమోదు : డిఎస్ఓ ప్రేమ్‌కుమార్

నెల్లికుదురు,మార్చి 25, ప్రభాతవార్త

మిల్లులో అక్రమంగా తరలిస్తున్న 430 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు జిల్లా సివిల్‌సప్లై అధికారి ప్రేమ్‌కుమార్ తెలిపారు.మంగళవారం డిఎస్ఓ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని ఆలేరు శ్రీరాజరాజేశ్వరి రైస్‌మిల్లులో పిడిఎస్ బియ్యం సుమారు 430 క్వింటాళ్ళు అక్రమంగా తరలిస్తుండగా తాము తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నామన్నారు.అబ్దిదారుల నుండి అక్రమంగా కొనుగోలు చేసిన బియ్యాన్ని మిల్లులో క్లినింగ్ పాలిష్ చేసి వరంగల్‌లోని సాయిలక్ష్మి రైస్ మిల్లు ద్వార అమ్మకాలు జరుపుతున్నట్టుగా తమ విచారణలో వెల్లడైందన్నారు.జిల్లాలో ఈలాంటి చర్యలు మరోసారి పునారవృతమైతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్షేత్రస్వాయిలో నిఘాపెంచి ప్రతి మిల్లును తనిఖీ నిర్వహించడం జరుగుతుందని,ఏలాంటి అక్రమాలు జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఈ క్రమంలో సంబంధిత ఆలేరు మిల్లు యజమాని గోవర్దన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి,శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటి(సిఎస్) సత్యనారాయణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఏక్ భారత్‌కి శ్రేష్ట భారత్

నెల్లికుదురు,మార్చి 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ ఏక్ భారత్‌కి శ్రేష్ట భారత్ అనేక ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల మద్య స్దిరమైన, నిర్మాణాత్మకమైన ఆచార సంప్రదాయ సంస్కృతిక సంబంధాల అవగాహణ కలిగించుటకు గౌరవప్రదమైన భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించిన కార్యక్రమంలో బాగమే ఏక్ భారత్‌కి శ్రేష్ట భారత్‌ను పురష్కరించుకుని నేడు పాఠశాలలో విద్యార్ధులకు హార్యాన రాష్ట్ర ఆచార వ్యవహారాలు,సంస్కృతిని పరిచయం చేసి, వ్యాసరచన, వక్తృత్వ,చిత్రలేఖనం వంటి పోటీలను ఘనంగా నిర్వహించి,విజేతలకు బహుమతులరు అందిచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుని, ఉపాద్యాయులు సబీ అంజుం, సుల్తానా, సతీష్, నాగమోహాన్‌రావు, యుగేందర్,లక్ష్మన్,కవిత, షెహ్నాజ్, యాకాంబ్రం, కొమురయ్యలతోపాటు విద్యార్ధులు పాల్గొన్నారు.

## రైతులకు 50శాతం సబ్బిడితో వ్యవసాయ పనిముట్లు

నర్సింహులపేట,మార్చి 25, ప్రభాతవార్త



వ్యవసాయ యాంత్రీకరణ పథకం సబ్‌మిషన్ ఆన్ ఆగ్రికల్చరల్ మేకనైజేషన్ 2024...25నకు గాను మహిళా రైతులకు 50% సబ్బిడితో వ్యవసాయ పనిముట్లు అందచేయడానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల్లో మహిళా సన్నకారు రైతులకు అధిక ప్రాదన్యాత ఉంటుందని,మహిళా రైతుల పేరుమీద పట్టాదారు పాసు పుస్తకంతోపాటు ట్రాక్టర్ పరికరాలైతే ట్రాక్టర్ అర్‌సి బుక్,అధార్ కార్డు జిరాక్సుతో మండల వ్యవసాయ కార్యాలయంలో అందచేయాలని సూచించారు.అందుబాటులో ఉన్న యాంత్రీకరణ పరికరాలు స్ప్రేయర్లు 03,బ్యాటరీ స్ప్రేయర్లు 03,ట్రాక్టర్ రొటొవేటర్సు 02,కల్టివేటర్లు 02లతో మొత్తం పనిముట్ల సంఖ్య 10లను కులాల రిజర్వేషన్ల ప్రతిపాదికన అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## భానుడి ప్రతాపానికి గొడుగునీడ రక్షణ

చిన్నగూడూరు,మార్చి25,ప్రభాతవార్త

అసలే మిర్చిఘాటు, ఆపై భానుడి ప్రతాపం కూలీ పనిచేసే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని చేపూరి తండా వద్ద మంగళవారం కూలీలు భానుడి ప్రతాపానికి ఎండ నుండి తమను కాపాడుకోవడం కోసం వర్షాలకు ఉపయోగించే గొడుగును పెట్టుకొని పనిచేస్తూనే ఎండ నుండి ఉపశమనం పొందుతున్నారు. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండ తట్టుకోలేనంత వేడితో వింత వాతావరణం నెలకొందని కూలీలు చెబుతున్నారు.



## పని ప్రదేశంలో వసుతులు కల్పించాలి

నర్సింహులపేట,మార్చి 25, ప్రభాతవార్త



ఉపాధిహామీ పనులు జరిగే ప్రదేశాల్లోని కూలీలకు సరైన వసతులు కల్పించాలని సిపిఎం న్యూడెమొక్రసీ తొర్రూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న,దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకయ్య అన్నారు.మంగళవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఉపాధిహామీ విదులను తగ్గిస్తు పథకాన్ని రద్దుచేసె కుట్ర చేస్తున్నాయని,కూలీలకు కనీస వేతనం కింద రూ.6వందలు పనిప్రదేశాల్లో తాగునీరు,మెడికల్ కిట్లు ప్రతి గ్రూపుకు మేటును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఉమ్మడి మండల అద్యక్షులు ఎస్కే సాజన్,డివిజన్ నాయకులు నాగలి శ్రీను, ముఖేష్, యాకయ్య, సత్తమ్మ,ఉప్పలమ్మ,వెంకటమ్మ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నర్సింహులపేట,మార్చి 25, ప్రభాతవార్త



మద్యానికి బానిసై ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వంతడుపల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి...మండలంలోని వంతడుపల గ్రామానికి చెందిన ఏర్పుల శ్రీను గత కొంత కాలంగా జీవనం కోసం బార్య పిల్లలతో కలిసి హైద్రాబాద్‌లో ఉంటు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.గత కొంత కాలంగా మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా సోమవారం రాత్రి గ్రామంలోని ఇంటికి ఒక్కడే వచ్చి బస చేశాడు.ఉదయం ఇంట్లో నుండి బయటకు రాకపోయ్యేసరికి వారి బంధువులు తలుపులు తీసి చూడగా ఉరివేసికుని మృతి చెంది ఉన్నట్లు తెలిపారని తెలిపారు.మృతుని బార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేప్తున్నట్టు తెలిపారు.

## నవోదయలో అర్హత సాధించిన విద్యార్థులు

నర్సింహులపేట,మార్చి 25, ప్రభాతవార్త





ఇటీవల ప్రకటించిన నవోదయ ఎంట్రెన్సు ఫలితాల్లో మండలంలోని వేర్వేరు పాఠశాలలకు చెందిన ఇద్దరు విద్యార్ధులు అర్హత సాధించారు.వీరిలో ఒకరు ఓ ప్రవేట్ పాఠశాలలో రేఖ హర్షిత విద్యనభ్యసిస్తుండగా, మరోకరు ఎంపిపిఎస్ పాఠశాలకు చెందిన శిరీష ఉన్నారు.కాగ ఈ చిన్నారులను తల్లితండ్రులతోపాటు మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## గ్రామపంచాయతీ ఆవరణంలో చలివేంద్రం ప్రారంభం

పర్వతగిరి, మార్చి 25, ప్రభాతవార్త




మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు చలివేంద్రాన్ని స్థానిక ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ మంగళవారం ప్రారంభించారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, రఘు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నర్మెట, మార్చి 25 ప్రభాతవార్త :



నర్మెట మండలంలోని హనుమంత పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయుల చే శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం సామల కమల మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇలాంటి కార్యక్రమాలు బాగా ఉపకరిస్తాయన్నారు. క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చని జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని ఆమె తెలిపారు. దీక్షిత హెచ్ఎంగా విధాత్రిక ఉపాధ్యాయులుగా యశస్విని అవంతిక భవాని ఈశ్వర్ ఆర్యన్లు వివరించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వి.ఆశాలత హెచ్ఎం దూడల రమేష్ ఉపాధ్యాయులు ఈ విద్యావతి గుర్రాల కరుణాకర్ దుర్గాప్రసాద్, ఇట్టేపోయిన రాజు అంగన్వాడీ టీచర్లు మమత సంధ్య, ఆయాలు అనిత, స్వప్న, అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మానవ ఆక్రమ రవాణాను అరికట్టాలి

రఘునాథపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :

మానవ ఆక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత ఆక్రమ రవాణాను అరికట్టడంలో మహిళా సంఘాల సభ్యులు ముఖ్య భూమిక పోషించాల్సిన అవసరం ఉందని అభ్యుదయ గ్రామ సంఘం వివో ఏ సరిత, జెండర్ కమిటీ సభ్యురాలు తాళ్లపల్లి కోమలత అన్నారు. మండలంలోని కోమల్ల ప్రభుత్వ పాఠశాలలో మానవ ఆక్రమ రవాణా తదితర అంశాలపై విద్యార్థులకు మంగళవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ ఆధారిత అక్రమ రవాణాపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు వెలిశాల లావణ్య, విద్యార్థున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కుంజ రాము వర్ధంతి ని ఘనంగా జరుపుకోవాలి

కొత్తగూడ, మార్చి 25, ప్రభాతవార్త

బడుగు బలహీన పేద ఆదివాసీ ప్రజల విముక్తి కోసం మూడు దశబ్దాల పాటు సాయుధ పోరాటం చేసి ఆదివాసీ జాతి, ప్రజల కు భూమి,నీరు,వనరుల పైన పూర్తి అధికారం ఉండాలని, పోరాడిన గోండ్ బొబ్బిలి కొమురం భీమ్ ఆశయం కోసం అటవీ బాట పట్టి సాయుధ యుద్ధం చేసి కంబాల పల్లి ఎనుకౌంటర్ లో అసువులు బాసిన పోరాట దీ శాలి అమర యోధుడు కుంజ రాము 20వ వర్ధంతిని ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలు,పీడిత,పేద ప్రజలు ఘనంగా నిర్వహించు కోవాలని అతని ఆశయం కోసం తుడుందెబ్బ నాయకత్వం పని చేయాలని, 1/70,



పేసా, అటవీ హక్కుల చట్టం ను పూర్తి స్థాయి లో అమలు చేసేందుకు రాజి లేని పోరాటాలు కొనసాగించేందుకు సిద్ధం కావాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు పిలుపునిచ్చారు. మంగళవారం గాంధీనగర్ లో జరిగిన ఆదివాసీ యుజన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమం లో సిద్దబోయిన




# నవోదయకు ఎంపికైన చకృతండ విద్యార్థి

గూడూరు, మార్చి 25, ప్రభాతవార్త



నవోదయ కేంద్రీయ విద్యా లయంలో ప్రవేశం కొరకు నిర్వ హించిన పోటీ పరీక్షల్లో మండ లంలోని చకృతండాకు చెంది న అజ్మీర రేవంత్ ఉత్తీర్ణత సాది ంచాడు. నవోదయలో ప్రవే శం కొరకు ఎంపికయ్యాడు. నర్స ంపేట బాలాజీ టెక్నో స్కూ ల్‌లో విద్యానభ్యసిస్తున్న రేవంత్ రెండు మాసాల క్రితం నిర్వహించిన నవోదయ పోటీ పరీక్షలకు హాజరయ్యాడని, మంగళవారం నవోదయ ఫలితాలు విడుదల కాగా అందులో ఉత్తీర్ణుడైన రేవంత్ నవోదయలో ప్రవేశం కొరకు ఎంపికయ్యాడని అతని తల్లిదండ్రులు, బంధువులు తెలిపారు.

# ట్రాలీవాహనం బోల్తా-ఒకరికి గాయాలు

గూడూరు, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలోని దామరవంచ క్రాస్‌రోడ్డుకు సమీపంలో జాతీయ రహదారిపై గొర్రెలు, మేకల లోడ్‌తో వెళుతున్న ఓ ట్రాలీ వాహనం బోల్తా పడి ఒకరికి గాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. గొర్రెలు, మేకల లోడ్‌తో మహబూబాబాద్ వైపు వెళుతున్న ట్రాలీవాహనం దామరవంచ క్రాస్‌రోడ్డు దాటిన తర్వాత వట్టెవాగు సమీపంలో టైర్ పగిలిపోవడంతో అదుపుతప్పి బోల్తా కొట్టి రోడ్డు కిందకి దూసుకుపోయింది. ఈ సంఘటనలో ట్రాలీవాహనంలో ఉన్న మహబూబాబాద్ సమీపంలోని సాలార్‌తండాకు చెందిన బానోతు సురేందర్ అనే వ్యక్తి గాయపడ్డాడు. వెంటనే అతనిని 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్సకై తరలించారు. ఈ సంఘటనలో ట్రాలీవాహనంలోని గొర్రెలు, మేకలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోగా వాటిలో కొన్ని గాయపడగా రెండు మృతి చెందినట్లు తెలిసింది.

# బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణమే ఇప్పూ లక్ష్యం

కేసముద్రం, మార్చి 25, ప్రభాతవార్త

బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణమే ఇప్పూ లక్ష్యమని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన కార్మిక సంఘాల విలీన సభలో కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరిగి రెండవసారి కూడా తనకు అవకాశమిచ్చారని శ్రీధర్ తెలిపాడు. రాష్ట్ర కార్యవర్గంలోకి మహబూబాబాద్‌కు చెందిన పర్వత కోటేష్, బయ్యారం మండలం నుండి భూక్య రాము, అనంతారం ఎఫ్‌సిఐ గోదాముల నుండి ఐలబోయిన దశరథ్‌లకు అవకాశం లభించిందని తెలిపాడు.

# న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నరిసనగా కోర్టు ముందు ధర్నా

చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త



రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ కోర్టు ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం ధర్నా నిర్వహించారు. కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలుపుతూ న్యాయవాదుల మీద దాడులు హత్యలు పెరిపోతున్నాయని, తక్షణం అరికట్టాలని కోరారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొయ్యలగూడెంకు చెందిన న్యాయవాది గడ్డం యాదగిరి గుండెపోటుతో అకాల మరణం చెందడం బాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, తాడూరి పరమేష్, జిల్లా రమేష్, జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, భిక్షపతి, బాల్యం వెంకటాచలపతి, రాధాకృష్ణ, వాకిటి నర్సింహారెడ్డి, చామట్ల జంగయ్య, పాల పరమేష్, గంగదేవి రవీందర్, కానుగు వెంకటయ్య, ఎండి.ఖయ్యూంపాషా, దేశగోని శ్రీశైలం, మేడి సత్యనారాయణ, గర్దాసు రాఘవేంద్ర, పిట్టల భరత్‌చంద్ర, ఎ.శంకర్ తదితరులున్నారు.

# ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉండాలని బిజెఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డికి వినతి

చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త



రాష్ట్ర రాజదానికి నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డుకు సమాంతంగా నిర్మించనున్న ట్రిపుల్ ఆర్ రోడ్డుకు దక్షిణ భాగంలో మాదిరిగానే ఉత్తర భాగంలో సైతం 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ భూ నిర్వాసితుల కమిటీ ప్రతినిధులు మంగళవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డితో కలిసి బిజెఎల్‌పి నేత ఆలేటి మహేశ్వర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో హెచ్‌ఎండిఎ వెంచర్లు, మున్సిపాలిటీలు రెండుగా, మూడుగా విడిపోయి ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. దక్షిణ భాగంలో మాదిరిగానే 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపడితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు మున్సిపాలిటీలు మరింత వేగవంతంగా ముందుకు సాగుతాయన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై అసెంబ్లీలో చర్చించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై అసెంబ్లీలో చర్చించి తగు న్యాయం చేసేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేధిక కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి, దబ్బేటి రాములు, జాల వెంకటేశం యాదవ్, బోరెం ప్రకాష్‌రెడ్డి, సందగళ్ల మల్లేశం, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నాగెల్లి దశరథ, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి, చింతల సంజీవరెడ్డి తదితరులున్నారు.

# 27న కుంజ రాము వర్ధంతి

గంగారం, మార్చి 25,



ీ లిబరేషన్ టైగర్(ఏ ఎల్ టి)వ్యవస్థాపక కార్యదర్శి, ప్రజాయుద్ధవీరుడు, ఆదివాసి బిడ్డ కుంజ రాము 20వ వర్ధంతిని ఈనెల 27న మండలంలోని మోకాళ్ళపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం తెలిపారు. ఈ మేరకు గంగారంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వర్ధంతి కార్యక్రమ వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్బంగామాట్లాడుతూ కుంజ రాము వర్ధంతి కార్యక్రమానికి అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పెనక వెంకన్న, ఉపాధ్యక్షుడు ఈసం శ్యామ్ రావు, కార్యదర్శి కల్తీ రమేష్, దొర పటేళ్ల సంఘం అధ్యక్షులు బీరబోయిన సమ్మయ్య, రాజబాబు పాల్గొన్నారు.

# కల్వలలో రైతు అవగాహన కార్యక్రమం

కేసముద్రం, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలోని కల్వల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు మంగళవారం రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోలార్ ఫెన్సింగ్, డ్రోన్స్ ఉపయోగం, సేంద్రీయ వ్యవసాయ సాగు విధానాల గురించి ఆ గ్రామ రైతులకు అవగాహన కలిగించారు. వీటి ఉపయోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. పంటల సాగు, జీవ ఎరువుల ఉపయోగం, అగ్గి తెగులు నివారణపై అవగాహన కలిగించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు స్వాతి, సంజన్నా, సల్మా, హిమ, ప్రియాంక ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వసంత మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 25

పట్టణానికి చెందిన టిఎస్ఆర్టిసి కండక్టర్ సమత మాతృమూర్తి ఆగవరం వసంత అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ పలువురు నాయకులు నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.నివాళులు అర్పించిన వారిలో మండలం మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,టిఎస్ఆర్టిసి నార్కట్పల్లి డిపో సూపర్వైజర్ కండక్టర్ నడింపల్లి మల్లేష్ ,ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపైనే వీదివ్యాపారుల బండ్లు

**-వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**

**-అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్న ట్రాఫిక్ అధికారి**



*మహబూబాబాద్ బ్యూరో,మార్చి25,ప్రభాతవార్త:* మహబూబాబాద్ జిల్లాకేంద్రంగా అవతరించిన నాటి నుండి రోజుకురోజు ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్ నాలుగు కూడళ్లలో నాలుగువైపుల వీదివ్యాపారులు తమ తొపుడు బండ్లను రోడ్డుపైకి పెట్టుకొని వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రైల్వేస్టేషన్ సమీపంలో ఇటు కోర్టు సెంటర్, అటు ప్రభుత్వ ఆసుపత్రి, ఇటు నెహ్రూసెంటర్ ఎక్కువగా రద్దీ ఉండే ప్రాంతం కావడంతో రోడ్డు వెడల్పు చేసినా వీది వ్యాపారులతో వాహనదారులకు తిప్పలు తప్పట్లేదు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న దుకాణాలకు వచ్చే వాహనదారులు తమ వాహనాలను నిలుపడానికి కూడా స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలు బారులుతీరుతున్నాయి. దీంతో చుట్టుప్రక్కన ఉన్న దుఖాణదారులు తమ దుకాణానికి వచ్చే కస్టమర్‌లు వారి వాహనాలు నిలుపుకోవడానికి కూడా స్థలం ఉండడంలేదని తద్వారా వచ్చే కస్టమర్ తిరిగి వెళ్లిపోతుండడంతో వ్యాపారాలకు నష్టం వాటిల్లుతుందని వారు ఆరోపిస్తున్నారు. ఇంతా జరుగుతున్నా ట్రాఫిక్ అధికారి మాత్రం అంటిముట్టనట్టు వ్యవహరిస్తున్నారని ట్రాఫిక్ జామ్ కావడమే దానికి ప్రధాన నిదర్శనం అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది ఉండి కూడా ట్రాఫిక్‌జామ్‌తో తాము సకాలంలో వెళ్లలేక పోతున్నామని వాహనదారులు బహాటంగానే ఆరోపణలు చేస్తున్నారు. ట్రాఫిక్ అధికారి ట్రాఫిక్ లేని దగ్గర చిరువ్యాపారులు తమ జీవన ఉపాధి కోసం పెట్టుకున్న బండ్లను తీయించి వేశారని ఇక్కడ ఎందుకు తీయించారని అడుగగా ట్రాఫిక్ సమస్య ఉందని జిల్లా ఎస్పి ఆదేశాలు జారీ చేశారని అందుకే నేను తీయించి వేస్తున్నానని తెలిపారు. సాయంత్రం లోగా తిరిగి యదాస్థానంలో వారి బండ్లు ఉన్నాయని, ఎలా పెట్టనిచ్చారని దీని వెనుక మర్మమెంటని పలువురు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ సమీపంలోని శ్రీనివాస్ థియేటర్ వద్ద లేని ట్రాఫిక్ జామ్ కోర్టు సమీపంలో ఎలా ఉంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా నెహ్రూసెంటర్ నుండి ఇందిరాగాంధీ సెంటర్, కన్యకాపరమేశ్వరి రోడ్డులోని ఒ ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట టూ వీలర్ పెట్టడమే కాకుండా వారి ఆసుపత్రి బోర్డులు రోడ్డుపై పెట్టడంతో వాహనదారులకు తాకి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు, వాహనదారులు చెబుతున్నారు. తహాశీల్దారు కార్యాలయం వరకు, అటు నూతన కూరగాయాల మార్కెట్ నుండి రైల్వేస్టేషన్ సమీపం వరకు, అటు పత్తిపాక రోడ్డు వరకు ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. పట్టణంలోని పలు బ్యాంకులకు వచ్చే ఖాతాదారులు తమ వాహనాలను బ్యాంకు ఎదుట రోడ్డుపై పెట్టడంతో వచ్చిపోయే వాహనదారులు సెంటర్ దాటాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా రోడ్డుకు ఇరువైపులా ఉన్న తొపుడుబండ్లను తీయించివేసి వాహనదారులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చూడాలని వాహనదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అకాల వర్షంతో అపరాలు, మామిడిరైతులకు నష్టం

**-మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏఓ రాంజి**

*బయ్యారం,మార్చి25,ప్రభాతవర్త:* బయ్యారం మండలంలో అకాల వర్షంతో వడగళ్ల వాన ఉమ్మడి కంబాలపల్లి, కొత్తపేట, ఇర్సులాపురం పరిధిలో గాలివాన దుమారంతో మామిడితోటల్లో పూత, పింద దశలో ఉన్న కాత నెలరాలింది. మండలంలో సోమవారం, మంగళవారం రెండు రోజులు అకాల వర్షం పడడంతో మొక్కజొన్న, అపరాలు పండించిన రైతులకు వడగాళ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. రానున్న రెండు రోజుల్లో 40 నుండి 50కిలోమీటర్ల వేగంతో గాలితో కూడిన వడగాళ్ల వాన పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. సోమవారం కురిసిన వర్షానికి మొక్కజొన్న నెలవాలింది. అది కోసే దశలో ఉండడం వల్ల పెద్దగా నష్టం వాటిల్లలేదని, పర్యవేక్షించిన మండల వ్యవసాయ అధికారి రాంజి ఒక ప్రకనటలో తెలిపారు. అపరాలు సాగుచేసే రైతులు, మొక్కజొన్న పంటలను రైతులు టార్పలిన్‌ల ద్వారా పంటను భద్రపర్చుకోవాలని సూచించారు. బీరోని మడవ గ్రామంలో కురిసిన వడగాళ్ల వనకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజి, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష పరిశీలించారు. పంట నష్ట వివరాలను అడిగి గుగులోతు వీరన్న, రాంబాబు, గణేష్ మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. పంట నష్టం వివరాలు ఆధారంగా ప్రాథమిక రిపోర్ట్ తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు.



## ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని నిలిపివేయాలి

**-కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన భూపోరాట కమిటి**

*నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త*



పట్టణంలో ని మహబూబాబాద్ రోడ్డులో సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి భూమి కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని వెంటనే ఈ నిర్మాణాన్ని ఆపివేయాలని భూపోరాట కమిటి కన్వీనర్ మంద ప్రకాష్ ఆధ్వర్యంలో జిల్ల కలెక్టర్ సత్యశారద దేవికి మంగళవారం వినతిపత్రం ఇచ్చిరు. 121వ సర్వే నెంబర్‌లో 4.06 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమిని కొంద మంది ఆక్రమించడానికి ప్రయత్నం చేయగా 2010 సంవత్సరం నుంచి 16 సంవత్సరాల వరకు రామ్‌నగర్ కాలనికి చెందిన దళితులు 300 మంది ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేయగా అప్పటి రెవిన్యూ అధికారులు 22మందిపై కేసు నమోదు చేసి జైలుపు పంపారన్నారు. 2011లో అప్పటి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే చేయించి అట్టి భూమి చుట్టు హద్దు రాల్లు ఏర్పాటు చేశారన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలిప్పిస్తామని హామి ఇచ్చారన్నారు. అప్పటి నుండి నిరుపేదలు ఇండ్ల పట్టాల కోసం అధికారుల చుట్టు తిరుగుతూనే ఉన్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి భూమిని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తుండగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణాన్ని ఆపే ప్రయత్నం చేస్తుంటే అట్టి ప్రభుత్వ ఉద్యోగికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్ అండగా ఉండి రౌడి ఇజం చేస్తూ దళితులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇట్టి విషయమై ఈ నెల 12న నర్సంపేట తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అనేక దఫాలుగా ప్రభుత్వ భూమిని కాపాడటానికి భూపోరాట కమిటి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నప్పటికి అక్రమణదారు ఎటువంటి అనుమతి లేకుండా రాత్రి వేళల్లో ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా అట్టి భూమిని కాపాడి దళితులకు పట్టాలిచ్చి ఆదుకోవాలని కోరారు. ఆయనతో పాటు పోరాట కమిటి సభ్యులు వేల్పుగొండ రాజు, గొర్రె శాంతిబాబు, బోడ సంజీవ, బొచ్చు భాస్కర్, తాళ్లపెల్లి సరిత, బిర్రు రాజు, గనిపాక ఇంద్ర తదితరులు ఉన్నారు.

# పలుగుపార పట్టిన జిల్లా కలెక్టర్

**- ఉపాధి హామీ పనులు పరిశీలించిన కలెక్టర్**



*రఘునాథపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :* ఆయన ఓ జిల్లా పాలనాధికారి..... ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధిహామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా కూలీలతో కలిసి కూలీ పనిచేశారు. ఈసందర్భంగా కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధిహామీ కూలీ డబ్బులు, పనివేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈసందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరాతీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ 143మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. రోజుకు రెండు మీటర్ ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్‌కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్‌ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్)కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీని ఆకస్మికతనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

*చిల్పూర్, మార్చి 25 ప్రభాతవార్త :* చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ ని మంగళవారం జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌ని ఎంపీడీవో శాలువతో సన్మానం చేసి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బానోతు శంకర్ నాయక్, ఎంపీఓ మధుసూదన్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.నవనిక, ప్రభుత్వ అధికారులు, గ్రామ



సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్జనపల్లి తండా పాఠశాల విద్యార్థిని నవోదయకు ఎంపి

వీర్నపల్లి ప్రభాత వార్త

మండలంలోని గర్జనపల్లి తండా పాఠశాలలో చదువుతున్న భూక్య శ్రీనిత రాథోడ్ మంగళవారం రోజు ప్రకటించిన నవోదయ పరీక్ష ఫలితాల్లో 6వ తరగతికి ఎంపిక అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి జాదవ్ తెలిపారు.శ్రీనిత తండ్రి గణపతి ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లగా, తల్లి లలిత ఇంటి వద్ద వ్యవసాయ పనులు చూసుకుంటూ కూతుర్ని చదివిస్తుందని పలువురు అన్నారు. కాగా ఉపాధ్యాయుల కృషి వల్లే తమ కూతురికి నవోదయలో సీటు లభించిందని తల్లి లలిత తెలిపింది. శ్రీనితను మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు కావేరి,రజిత దేవి,సుమలత, వినీత,విద్యా కమిటీ చైర్మన్ లావణ్య, తల్లిదండ్రులు అభినందించారు.



## అంబేద్కర్ చౌరస్తాలో ఆశా కార్యకర్తల నిరసన

ఇల్లంతకుంట, ప్రభాత వార్త

మ్తండల కేంద్రములో ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ఆశా కార్యకర్తలు మంగళవారం నిరసన తెలిపారు.డిమాండ్ల సాధన కోసం ఆశాలు అసెంబ్లీ ముట్టడి చేస్తే పోలీసులు నిర్బంధించడం సిగ్గు చేటు అన్నారు.మహిళలు అని చూడకుండా పోలీసులు లాఠీ ఛార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అధ్యక్షురాలు శాంత పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వేతనం రూ 18 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్ , ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనం 18 వేలుగా నిర్ణయించాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు కట్కూరి కస్తూరి,తడకపెల్లి అరుణ, విజయ, లక్ష్మి మ్మ,మచ్చ పద్మ, సంతోష, మమత తదితరులు పాల్గొన్నారు.

## భజన భక్తులకు దుస్తులు వితరణ

ఇల్లంతకుంట, ప్రభాత వార్త

వామ్తండలంలోని అనంతారం గ్రామానికి చెందిన భజన మండలి భక్తులకు పురోహితులు శ్రీ గంగాధర క్షేత్ర వ్యవస్థాపకులు మూగు నాగరాజు శర్మ మంగళవారం దుస్తులను అందజేశారు.సరస్వతి భజన మండలి కి చెందిన 13 మంది సభ్యులకు తెల్ల దుస్తులను ఇల్లంతకుంటకు చెందిన శర్మ అందజేశారు.ఈ కార్యక్రమంలో సరస్వతి భజన మండలి సభ్యులు వికృతి రవి, గరిక లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మ్తండలములోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో చదువుతున్న పయ్యావుల వైష్ణవి జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ మంగళవారం తెలిపారు. 9 వ తరగతి చదువుతున్న వైష్ణవి వికారాబాద్ జిల్లాలో 34వ రాష్ట్రస్థాయి పోటీలలో అత్యున్నత ప్రతిభ చూపింది. త్వరలో బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలోఓ పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్, వ్యాయమ ఉపాధ్యాయుడు మామిడి శ్రీను,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాదె స్వప్న, ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వం వి ఓ ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

వీర్నపల్లి ప్రభాత వార్త

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ అన్నారు. వీర్నపల్లి మండలం తెలంగాణ ఐకేపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం ( సీఐటియు) అధ్వర్యంలో చలో హైదరాబాద్ సమావేశనికి వెళ్లకుండా వీ ఓ ఏ లను పోలిసులు మంగళవారం రోజు ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 20 వేల కనీస వేతనం ఇవ్వాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు కార్మిక ఉద్యమాలను పోలీసుల అక్రమ అరెస్టులతో ఆపలేరని ప్రభుత్వం వెంటనే వి ఓ ఏ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే ఉద్యమం తీవ్రతారం అవుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వీ ఓ ఏ లు పద్మ, రాధ, జయశిల,మాధవి, విజయ, స్వప్న, స్వప్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం వి ఓ ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

వీర్నపల్లి ప్రభాత వార్త



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ అన్నారు. వీర్నపల్లి మండలం తెలంగాణ ఐకేపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం ( సీఐటియు) అధ్వర్యంలో చలో హైదరాబాద్ సమావేశనికి వెళ్లకుండా వీ ఓ ఏ లను పోలిసులు మంగళవారం రోజు ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 20 వేల కనీస వేతనం ఇవ్వాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు కార్మిక ఉద్యమాలను పోలీసుల అక్రమ అరెస్టులతో ఆపలేరని ప్రభుత్వం వెంటనే వి ఓ ఏ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే ఉద్యమం తీవ్రతారం అవుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వీ ఓ ఏ లు పద్మ, రాధ, జయశిల,మాధవి, విజయ, స్వప్న, స్వప్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశవర్కర్లకు ప్రభుత్వం స్థిర వేతనం ఇవ్వాలి



వీర్నపల్లి ప్రభాత వార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సమయంలో ఆశవర్కర్లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలని కోరుతూ నిన్న హైదరాబాదు పర్యటనకు వెళ్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేయడం విడ్డూరమని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ మంగళవారం రోజు గర్జనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆశవర్కర్లు చేసే సేవలను, కష్టాలను గుర్తించి ప్రభుత్వం వెంటనే వారికీ స్థిర వేతనం చెల్లించాలని, పీ ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశాలకు పదోన్నతి కల్పిస్తు గౌరవ వేతనంగా 18000 రూపాయలు ఇవ్వాలని కోరారు. స్థానికంగా రోగికి మొట్టమొదట అందుబాటులో ఉంటూ వారికి రేయి పగలు అని తేడాలేకుండా కష్ట పడి ఆసుపత్రికి పేషంట్ కి మధ్యా అనుసంధానకర్తలుగా సేవలందించే ఘనత ఆశాలకే దక్కుతుంది అన్నారు ఇప్పటికైన ప్రభుత్వం వారి సేవలు గుర్తించి వారి డిమాండ్లను అమలు చేయాలని లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ అన్ని వేళల్లో వారికి అండగా ఉండి పోరాడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల ఆశవర్కర్ల అధ్యక్షురాలు గొర్రె స్వప్న,టి.నవత, టి. ప్రేమలత,జి.సావిత్రి, జి.జమున,ఎల్.సరిత, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.పంటలు ఎండిపోకుండా కాపాడిన అధికారులను రైతులు మర్యాదపూర్వకంగా కలిసి మెమొంటోస్ అందజేసి అభినందనలు తెలిపారు.ఈ మేరకు లిలీ4,లిలీ5 కెనాల్ ద్వారా తంగళ్ళపల్లి మండలంలోని కొన్ని గ్రామాలకు సాగు నీరు అందించి పోలాలు ఎండిపోకుండా చూసినందుకు పలు గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.పంటలు ఎండిపోకుండా ఉండేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,ఇరిగేషన్ శాఖ నిని లను చిన్నలింగాపూర్,దాచారం,నరసింహులపల్లి గ్రామ రైతులు మాజి ఎంపీటీసీ బైరినేని రాము ఆధ్వర్యంలో అధికారులకు మేమెంటోస్ అందించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా చేతికొచ్చిన పంట ఎండిపోతుందని ఎంతగానో బాధపడ్డామని అధికారుల చొరవతో పంటలు కాపాడుకోగలిగామని రైతులు పేర్కొన్నారు.

## నవోదయ విద్యాలయకు ఎంపికైన విద్యార్థిని

ఇల్లంతకుంట,ప్రభాత వార్త



మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన తొడుపునూరి రేణుశ్రీ చొప్పదండి నవోదయ విద్యాలయకు ఎంపికైంది. మండల కేంద్రములో ఉన్న కేరళ మోడల్ పాఠశాలలో 5 వ తరగతి విద్యానభ్యసిస్తున్న విద్యార్థిని గత కొద్ది నెలల క్రితం నవోదయ అర్హత పరీక్షకు హాజరైంది. మంగళవారం ప్రకటించిన నవోదయ పరీక్ష ఫలితాల్లో 6వ తరగతికి ఎంపిక అయిందని తల్లిదండ్రులు అర్చన కిరణ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లే తమ కూతురికి నవోదయలో సీటు లభించిందని తల్లి అర్చన పేర్కొంది. రేణుశ్రీ ని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి రజిత

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి రజిత సందర్శించారు. ఈ మేరకు ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించి,రివ్యూ నిర్వహించారు.అలాగే ఆరోగ్య మహిళ క్లినిక్ ను తనిఖీ చేశారు.స్థానిక వైద్యాధికారి ఆఫీజా ను ఆరోగ్య కేంద్రానికి కావలిసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## హుండీ ఆదాయం 32 లక్షలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 25

ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గత 41 రోజులుగా భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను మంగళవారం స్వామి వారి మహామండపంలో లెక్కించారు.గట్టుక్రితం అమ్మవారి హుండీ ఆదాయం రూ.4,02,640/-, స్వామి వారి హుండీ ఆదాయం రూ.28,26,120/- మొత్తం రూ.32,28,760/-, అన్నదాన హుండీ ఆదాయం రూ.1,15,730/- వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు పి.ఏడుకొండలు, నందిగామ శ్రీదుర్గా శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్‌డిఎఫ్‌సి నల్లగొండ బ్రాంచి సిబ్బంది, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

